RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 178 | సోమవారం, 20 జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-





# హైదరాబాద్ లో భారీ ఐటీ పార్క్

- రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి
- క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం చర్చలు

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్ లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్ లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్? రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల కు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా గౌరీ శంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్? ల్యాండ్? సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్ ( ITPH ), అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

# ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇండ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం
- హౌసింగ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో
- రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ : కూడు గూడు గుడ్డ ... గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని, అట్లాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ %డ% క్యాలండర్ ను మంత్రి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందని అన్నారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పే దవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గారెంటీలు పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది అని దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సేనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రసిడెంట్ భాస్కర్ రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

- పసుపుకు రూ 15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలి
- దిగుమతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంత్రణ విధించాలి
- అప్పుడే పసుపు రైతుకు సంపూర్ణ ప్రయోజనం లభిస్తుంది
- ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలి
- మేము పసుపు బోర్డు డిమాండ్ చేసినప్పుడు అర్వింద్ రాజకీయాల్లోనే లేరు
- బోర్డు సాధనకు ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తడి చేశాను
- త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశాను
- నిజామాబాద్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





నిజామాబాద్ జనవరి19(వుదయం ప్రతినిధి): పసుపు బోర్డు ఏర్పాటును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. అయితే, క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్ధతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సమర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు. పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లో కూడా లేరని విమర్శించారు. ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రొటొకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమనిబంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. పసుపు బోర్డును ఏర్పాటు చేయాలంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. "పలువురు ముఖ్యమంత్రులను కలిసి పసుపు బోర్డు ఏర్పాటుకు మద్ధతుగా లేఖలు సేకరించాను. ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని రెండు సార్లు కలిసి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. పార్లమెంటును అనేక సార్లు మాట్లాడడమే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ ప్రైవేటు మెంబర్ బిల్లును కూడా ప్రవేశపెట్టాను." అని వివరించారు. బోర్డు ఏర్పాటు మాత్రమే కాకుండా కనీస మద్ధతు ధరను ప్రకటించాలని, దిగుమతులపై నియంత్రణ విధించాలని కూడా కేంద్రానికి అనేక సార్లు వినతులు అందించానని అన్నారు. ఇలా తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని స్పష్టం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తడి తెస్తూనే పసుపు ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి కృషి చేశానని తెలిపారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని, మద్ధతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని చెప్పారు. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవుతోందని, దాంతో రైతులు నష్టపోతున్నారని, కాబట్టి దిగుమతులను నియంత్రించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే ఇప్పుడు రెట్టింపయ్యిందని చెప్పారు. ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రకరకాల మాటలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టిన బీజేపీ ఎంపీ అర్వింద్ పై విరుచుకుపడ్డారు. గాలి మాటలు మాట్లాడడం మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. స్పైసెస్ బోర్డును బెంజ్ కారులాంటిదని, పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని గతంలో అర్వింద్ అన్నారని, పసుపును అవహేళన చేసిన అర్వింద్ కు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఎంపీ అర్వింద్ కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటని, తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి అర్వింద్ అసలు రాజకీయాల్లో లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రిచాటు బిడ్డగా ఉన్నారని విమర్శించారు. "ఎంపీగా గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని అర్వింద్ బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందని అర్వింద్ అన్నారు. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది... పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు. ఒకవేళ బెంజ్ కారు ఉంటే... అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు ? ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు ? ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి." అని మండిపడ్డారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్లే గతంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైందని, అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుందని, కానీ అది తన ఘనత అని ఆయన చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

కాగా, స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బాజిరెడ్డి జగన్ , నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## సంపాదకీయం

# ప్రకృతి



హిమాలయ దేశాలు టిబెట్, నేపాల్‌ను ఇటీవల కుదిపేసిన భారీ భూకంపం పెద్దసంఖ్యలో ప్రజల ప్రాణాలను హరించింది, తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగల్చింది. టిబెట్‌లో మరణాలసంఖ్య విషయంలో చైనా మీడియా చెబుతున్న నూటయాభైలోపు లెక్కలనే మనం నమ్మాలి కానీ, తీవ్రతను బట్టి చూస్తే ఆ సంఖ్య అనంతరకాలంలో కచ్చితంగా మరింత పెరిగే ఉంటుంది. రిక్టర్ స్కేల్‌మీద 7.1 తీవ్రతతో పదికిలోమీటర్ల లోతున పుట్టిన ఈ భూకంపం నేపాల్‌ను వొణికించింది, బిహార్‌ను భయపెట్టింది, చివరకు దేశరాజధాని ఢిల్లీ సైతం ఆ ప్రకంపనలను భరించింది. భూకంప కేంద్రంనుంచి వందలాది కిలోమీటర్ల వరకూ ఆ ప్రభావం కనిపించింది. వెంటవెంటనే సంభవించిన మరో రెండు అతిపెద్ద కుదుపులు సైతం జనాన్ని భయపెట్టాయి. భారతదేశానికి సన్నిహితంగా భూకంప కేంద్రం ఉండివుంటే, ఆర్థిక, ప్రాణనష్టాలు అధికంగా ఉండేవనడానికి సందేహం అక్కరలేదు. ప్రపంచంలో అతిపెద్ద జలవిద్యుత్ కేంద్రాన్ని బ్రహ్మపుత్రమీద నిర్మించబోతున్నట్టు ప్రకటించిన వెంటనే టిబెట్‌లో సంభవించిన ఈ భూకంపం చైనా కళ్ళు తెరిపించాలన్నది పర్యావరణ వేత్తల కోరిక. త్రీగోర్జెస్ డ్యామ్‌కు మూడురెట్ల భారీ జలవిద్యుత్ ప్రాజెక్టు బ్రహ్మపుత్రమీద ప్రకటించి, దానికి 137 బిలియన్ డాలర్లు ఖర్చుచేయబోతున్నట్టు చైనా ఇటీవల చేసిన ప్రకటన భారత్‌కు తీవ్ర ఆందోళన కలిగించింది. దీనిద్వారా అరవై గిగావాట్ల విద్యుత్ చైనాకు చేరవచ్చు, అందులో టిబెట్ వాటాలు కోటాలు ఉండవచ్చు కానీ, మనకు పట్టుమని పాతికకిటోమీటర్ల దూరంలో ఈ డ్యామ్ ఉండటం కచ్చితంగా భయపెట్టే అంశమే. ఈ ప్రాజెక్టు నిర్మించబోతున్న హిమాలయప్రాంతం భూకంపాలకు పుట్టినిల్లని చైనాకు తెలియకపోదు. ఇప్పటికే అక్కడ తాను నిర్మించిన జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో కనీసం మూడోవంతు భూకంప ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయని ఆరేళ్ళక్రితం ఆ దేశం ఆదేశించిన అధ్యయనమే స్పష్టంచేసింది. కానీ, హిమాలయాల్లో ఉన్న అపార జలశక్తిని ఒడిసిపట్టి విద్యుత్‌ను సృష్టించాలన్న తపనతో భారత్, చైనాలు పోటీపడి జలవిద్యుత్ ప్రాజెక్టులను కట్టుకుంటూ పోతున్నాయి. చిన్నచితకా కట్టడాలను అటుంచితే, భూకంపాలకు నిలయమైన చోట ఒక అతిభారీస్థాయి ప్రాజెక్టు కట్టాలని చైనా ఎలా అనుకుంటోందో అర్థం కాదు. 2015లో నేపాల్‌లో 9వేలమంది ప్రాణాలు హరించిన భూకంపం, దాదాపు ఐదోవంతు జలవిద్యుత్ ప్రాజెక్టులను ధ్వంసం చేసి, సుదీర్ఘకాలం నిరుపయోగంగా మార్చిన విషయం తెలిసిందే. ఇటువంటి గతానుభవాలు అనేకం ఉన్నప్పటికీ ఒక ప్రమాదకరమైన ప్రాంతంలో ఈ అతి భారీ నిర్మాణాన్ని ప్రకటించి, తన కొత్త విద్యుత్ ప్రాజెక్టుతో ఎవరికీ ఏ భయమూ అక్కరలేదని చైనా అభయం ఇవ్వడం ఆశ్చర్యకరం. ప్రాజెక్టును కూల్చేసే స్థాయి భూకంపం వస్తేగిస్తే నష్టపోయేది భారత్, బంగ్లాదేశ్‌లే కదా అని అది అనుకుంటున్నదేమో. ఇప్పటికే ఉన్న రిజర్వాయర్లకు వయసు మీద పడుతున్నందున చైనా కొత్తవాటికోసం వెంపర్లాడుతున్నట్టుంది. కర్బన ఉద్గారాలను తగ్గించాల్సిన లక్ష్యం కూడా దానిని ఈ భారీ ప్రాజెక్టుకు వెంట తరుముతూండవచ్చు. ఇంధన అవసరాలు కాక, ఇతరత్రా ఉద్దేశాలేమీ లేకుంటే ఈ భారీ డ్యామ్ స్థానంలో పలు మధ్యతరహా హైడ్రోప్రాజెక్టులతో చైనా తన విద్యుత్ అవసరాలను సులువుగా తీర్చుకోగలదు. విద్యుత్ సృష్టికే కాక, ప్రతీకారం తీర్చుకోవడానికి కూడా ఈ డ్యామ్ ఉపకరిస్తుందేమోనన్న అనుమానం బ్రహ్మపుత్ర పరీవాహక దిగువదేశాలకు ఉండటంలో తప్పేమీ లేదు. టిబెట్‌లో 1950లో 8.6 తీవ్రతతో సంభవించిన భూకంపం ఈ ప్రాంతం ఎంత సున్నితమైనదో, ప్రమాదకరమైనదో తెలియచెబుతుంది. ఆధునిక పరిజ్ఞానం ఎంతగా ఉపయోగించినా, ఈ ప్రాంతంలో ప్రాణనష్టాన్ని, ఆస్తినష్టాన్ని నివారించడం అంతసులభం కాదని ఇప్పుడు టిబెట్‌లో సంభవించిన భారీ భూకంపం హెచ్చరిస్తోంది. భూకంప కేంద్రం, బ్రహ్మపుత్ర, ఈ ప్రాజెక్టు స్థలం సన్నిహితంగా ఉన్నాయంటూ పలుమ్యాప్‌లు తెలియచెబుతున్నాయి. ప్రాజెక్టుమీద భారతదేశం తన అభ్యంతరాన్ని వ్యక్తంచేసినప్పుడు, దాని భద్రత గురించి, ప్రమాణాలగురించి చైనా చాలా కబుర్లుచెప్పింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ నష్టంవాటిల్లనివ్వబోనని హామీ ఇచ్చింది. కానీ, అది ఎంత అద్భుతంగా, బలంగా ఈ ప్రాజెక్టు కట్టినప్పటికీ, కాళ్ళకింద భూమి సులువుగా కదిలిపోవచ్చునని ఈ భూకంపం హెచ్చరిస్తోంది.

# ఆశారేఖ...!



తాను గద్దెదిగేలోగానే ఇజ్రాయెల్%-%హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వారం క్రితం ఆశాభావం వెలిబుచ్చినప్పుడు ఎవరూ దానిని పట్టించుకోలేదు. బందీల అప్పగింతలకు సంబంధించి ఇరుపక్షాలూ తీవ్రమైన అడ్డంకులను అధిగమించాయని బైడెన్ అప్పట్లో సూచన ప్రాయంగా అన్నారు. చర్చలు కొలిక్కిరాకుండా హమాస్ అడ్డుపడుతోందని బైడెన్ అనగానే, మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఖతార్, ఈజిప్ట్ అధికారులు మాత్రం అందుకు నెతన్యాహూ కారకుడన్నారు. వారం క్రితం బైడెన్ చెప్పింది ఇప్పుడు నిజమైందనీ, అడ్డంకులూ అభ్యంతరాలూ తొలగి ఎట్టకేలకు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని వార్తలు వింటున్నాం. ఈ శుభవార్తతో పాటుగానే, ఇజ్రాయెల్ మంత్రివర్గం ఇంకా సదరు ఒప్పందాన్ని ఆమోదించవలసి ఉందని, నెతన్యాహూ పలు వ్రీలూ కొర్రీలతో మంత్రివర్గ సమావేశాన్ని వాయిదావేస్తూ కొత్తకుట్రలకు తెరదీస్తున్నారన్న అనుమానాలు కూడా జోరుగా ప్రచారమవుతున్నాయి. ఆదివారంనుంచి ఈ ఒప్పందం అమలులోకి వస్తుందని ఖతార్ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ అల్‌థానీ సగర్వంగా ప్రకటించిన కొద్దిగంటల్లోనే గాజామీద తీవ్రస్థాయిలో ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఒప్పందం అమల్లోకి వచ్చేలోగా మరిన్ని ఊచకోతలు, కూల్చివేతలతో నెతన్యాహూ కక్షతీర్చుకుంటున్నారు. పదిహేను నెలల్లో యాభైవేలమందిని హతమార్చి, గాజాను స్మశానంగా తయారుచేసినా ఆయనకు ఇంకా తృప్తికలగలేదు. అనుకున్నట్టుగా ఆదివారంనుంచి ఒప్పందం అమల్లోకి వచ్చినపక్షంలో ఈ ఊచకోతలకు తాత్కాలికంగానైనా విరామం దక్కుతుంది. ప్రతి దశ ఆరువారాలచొప్పున మూడుదశల్లో అమలయ్యే ఈ ఒప్పందానికి గత ఏడాది మేనెలలో తాను చేసిన ప్రతిపాదనలే ప్రాతిపదికలని బైడెన్ అంటున్నారు. తొలి ఆరువారాలు ఇది గనుక సవ్యంగా అమలు జరిగితే, ఇజ్రాయెల్ బలగాలు గాజాను కనీసం కొంతమేరకు ఖాళీచేయడం, బందీల అప్పగింత గాడినపడటం మొదలవుతుంది. ప్రతీ ఏడురోజులకూ ఏ పక్షం ఎంతమందిని ఇచ్చిపుచ్చుకోవాలన్నది ఈ ఒప్పందంలో నిర్దిష్టంగా ఉంది. ఒప్పదం అమలులోకి రాగానే సహాయకచర్యలు ఊపందుకుంటాయి, నీరు, ఆహారం, విద్యుత్ ఇతరత్రా అవసరాలు తీరడానికి ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతాయి. గత ఏడాదికాలంలో హమాస్ పలుమార్లు కాల్పుల విరమణకు దిగిరావడం, దానికి పూర్తి భిన్నంగా నియమనిబంధనల విషయంలో ఇజ్రాయెల్ ఏవో అడ్డంకులు పెడుతూండటం తెలిసిందే. బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను విడిపించుకోవడంకంటే హమాస్‌ను దుంపనాశనం చేయడమే తన ప్రథమకర్తవ్యమని ప్రకటించి, యుద్ధాన్ని నెతన్యాహూ ఏడాదిన్నరపాటు కొనసాగించడంతో ఈ సంస్థ పూర్తిగా దెబ్బతినిపోయింది. సర్వశక్తిసంపన్నులనుకున్న దాని నాయకులంతా ఒక్కరొక్కరుగా రాలిపోయి, దాని సమస్తవ్యవస్థలూ కూలిపోయాయి. అప్పట్లో హమాస్ అపహరించుకుపోయినవారిలో ఓ అరవైమంది మాత్రమే ఇంకా దానివద్ద మిగిలి ఉన్నారని, వీరికి బదులుగా వందలాదిమంది పాలస్తీనియన్ ఖైదీలు విడుదలకాబోతున్నారని వార్తలు వెలువడుతున్నాయి. మొదటి ఆరువారాల అనంతరం కూడా కాల్పుల విరమణ కచ్చితంగా కొనసాగించాలన్న లిఖితపూర్వకమైన అవగాహన ఏదీ ఈ ఒప్పందంలో ఇప్పటికైతే లేదట. ఒప్పందం అమలులోకి వచ్చిన పదహారోరోజున తిరిగి చర్చలకు కూచొని, సమీక్షలతో మలిదశకు పురోగమించాల్సి ఉంటుంది. గత ఏడాది నవంబరులో స్వల్పకాలిక విరామం ఇస్తున్నట్టే ఇచ్చి, నెతన్యాహూ తిరిగి దాడులకు దిగిన విషయం తెలిసిందే. ఒప్పందాన్ని వమ్ముచేసేందుకు ఆయన దగ్గర సవాలక్ష కారణాలు సిద్ధంగా ఉంటాయి. కాల్పుల విరమణ అన్న మాటకే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ఆదినుంచీ బద్ధవ్యతిరేకి. యుద్ధం పూర్తిగా నిలిచిపోయినపక్షంలో తాను గద్దెదిగాల్సివస్తుందని, తన కూటమి ప్రభుత్వం అధికారంనుంచి తప్పుకొని ఎన్నికలకు పోవాల్సి ఉంటుందని ఆయన తెలుసు. ప్రస్తుతానికి యుద్ధం ముగిసిపోలేదు కానీ, తొలి ఆరువారాలూ ఈ ఒప్పందం సవ్యంగా అమలైనపక్షంలో అందుకు అవకాశమైతే ఏర్పడుతుంది. ఈ ఒప్పందాన్ని కుదిర్చింది బైడెన్ కాదు, మరో ఐదురోజుల్లో అమెరికా అధ్యక్షపీఠాన్ని అధిరోహించబోతున్న ట్రంప్ హెచ్చరికలతోనే నెతన్యాహూ ఎట్టకేలకు దిగివచ్చాడన్నది నిజమైతే మరీ మంచిది.

# యూరప్ హెచ్చరిక!



'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అని ట్రంప్ నినదించడం వెనుక అంతరార్థాలు, అంతిమలక్ష్యాలు ఏమిటో ఇప్పుడిప్పుడే తెలిసొస్తోంది. ఉన్న అమెరికాను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం కంటే దురాక్రమణలతో ఆయన ఈ విడత మిగతా దేశాలను భయపెట్టబోతున్నాడని అర్థమవుతోంది. పనామా కాలువ మీదా, గ్రీన్‌ల్యాండ్స్ మీదా కన్నేసిన ఆయనను విలేఖరులు మంగళవారం ఓ కీలకమైన ప్రశ్నవేశారు. వాటిని సొంతం చేసుకోవడానికి సైన్యాన్ని వాడతారా? అన్నది ఆ ప్రశ్న. మరోమరో నాయకుడైతే ఈ ప్రశ్నకు తత్తరపడేవారేమో. డోనాల్డ్ ట్రంప్ తన సమాధానంలో సైనికదాడి అవకాశాన్ని తోసిపుచ్చలేదు. అమెరికా ఆర్థిక, రక్షణపరమైన ప్రయోజనాల పరిరక్షణకు ఆ కాలువ, ఆ మంచుఖండమూ అత్యంత ముఖ్యమని ఆయన మరోమారు ఉద్ఘాటించారు. అతిజాగ్రత్తగా మాట్లాడాలన్న తాపత్రయం ట్రంప్‌లో ఉండదు కనుక, ఆయన ఎజెండా స్పష్టంగా అర్థమవుతుంది. ఆర్థికంతో తెగనప్పుడు, ఆయుధాల వాడకానికి కూడా ఆయన సిద్ధంగా ఉంటాడు. అమెరికా పుట్టుకకు ముందే నామకరణం జరిగిపోయిన గల్ఫ్ ఆఫ్ మెగ్జికోను తాను గద్దెనెక్కగానే గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చేస్తానని ప్రకటించే సాహసం ట్రంప్ మాత్రమే చేయగలరు. వందలాది సంవత్సరాలకు ముందు మొత్తం ఉత్తర అమెరికా అసలు పేరు మెగ్జికన్ అమెరికా గనుక అలా పిలుచుకుంటే మరింత తియ్యగా ఉంటుందని ఆ దేశాధినేత ట్రంప్‌కు కాస్తంత వెటకారంగా సమాధానం ఇచ్చారు. గ్రీన్‌ల్యాండ్‌కోసం సైనికశక్తిని ఉపయోగించడం మీద నిర్దిష్టంగా ఏ హామీ ఇవ్వబోనని మరో పదిరోజుల్లో అమెరికా అధ్యక్షపదవిలో కూచోబోతున్న వ్యక్తి వ్యాఖ్యానించిన తరువాత కూడా మాట్లాడకపోతే యూరప్‌కు అప్రదిష్టే. ఐరోపా దేశాల సరిహద్దుల సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రయత్నాలను సహించేది లేదని ఫ్రాన్స్ వ్యాఖ్యానించింది. డెన్మార్క్‌లో ఆరువందలేళ్ళుగా అంతర్భాగంగా ఉన్న గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా దురాక్రమించుకుంటుందంటే నమ్మడం కష్టం, కానీ, కాలానుగుణంగా మనమూ మారినప్పుడే ఇటువంటి విపత్తులను తట్టుకొని నిలబడగలం అని ఫ్రాన్స్ విదేశాంగమంత్రి నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. గ్రీన్‌ల్యాండ్ యూరప్ భూభాగం, దానిజోలికి ఎవరు వచ్చినా ఊరుకొనేది లేదు, దాడికి ఎంతపెద్ద దేశం ప్రయత్నించినా వదిలేది లేదు అని ఘాటుగా సమాధానం ఇచ్చారాయన. ట్రంప్ యుద్ధకండూతిని తప్పుబడుతూ, యూరోపియన్ యూనియన్ ఒక్కటిగా నిలవాలి, బలోపేతం కావాలన్నారు ఆయన. జర్మన్ చాన్సలర్ కూడా గట్టిగానే సమాధానం చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలు ఈయూ నేతలందరిలోనూ ఆందోళన కలిగించాయని, మనమంతా ఐకమత్యంగా ఉండాలని అన్నారాయన. గ్రీన్‌ల్యాండ్ జోలికి వస్తే పరస్పర రక్షణ సహకార ఒప్పందాన్ని అమలుచేయాల్సివస్తుందని యూరోపియన్ కమిషన్ కూడా గుర్తుచేసింది. ట్రంప్ దెబ్బకు జస్టిన్ ట్రూడోను సాగనంపిన కెనడా నేతలు కూడా ఆయన పలుమార్లు యాభైఒకటవ రాష్ట్రంగా తమదేశాన్ని అభివర్ణించడం భరించలేకపోతున్నారు. మీ జోకులు ఆపకుంటే ఊరుకొనేది లేదు అని గట్టిగా విరుచుకుపడుతున్నారు. అమెరికాలో విలీనమైతే కెనడాకు ఆర్థికంగానూ, భద్రతాపరంగానో ఎంత లాభమో వివరిస్తూ, కెనడాను స్వాధీనం చేసుకోవడం ఖాయమంటూ ఆయన ఇటీవలే మరోమారు ఉద్ఘాటించారు. మిగతా దురాక్రమణలకు ఆయుధాలనీ, సైన్యాన్ని వాడతానని అంటున్న అమెరికా అధ్యక్షుడు కెనడా విషయంలో మాత్రం ఆర్థికశక్తిని ప్రయోగిస్తానని కాస్తంత మినహాయింపు ఇచ్చారు. సుంకాలను ఆయుధంగా మార్చి ట్రంప్ మిగతావారిని బెదిరిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను ఇవ్వకపోతే అత్యధిక సుంకాలతో డెన్మార్క్‌ను దెబ్బతీస్తానని, ఆయుధ ప్రయోగంతో దానిని స్వాధీనం చేసుకుంటానని బెదిరిస్తున్నాడు. పనామా కాలువ, గ్రీన్‌ల్యాండ్, కెనడా వంటివి ఉపరితలంలో కనిపిస్తున్నాయి కానీ, తనకు గిట్టని, దారికి తేవాలనుకుంటున్న దేశాలన్నింటిపైనా ఆయన ఇదే అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. రేపు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ఒత్తిడి విధానాలు ఇంతకంటే బలంగా అమలవుతాయనడంలో సందేహం అక్కరలేదు. చిన్నాచితకా దేశాలను, దీవులను, మంచుఖండాలను కలిపేసుకుంటే ఆర్థికంగానూ, సైనికపరంగానూ బలపడవచ్చునని, రాయితీలు, మినహాయింపులు ఇస్తున్న దేశాలను మోయడం కంటే విలీనం చేసుకోవడం ఉత్తమమని ట్రంప్ ఆలోచన. ఆయన 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' ఈ మారు ఆధిపత్య, విస్తరణవాదాలతో మరింత ప్రమాదకరంగా పరిణమించబోతున్నది.

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ. 10,000 జరిమానా

### – ట్రాఫిక్ సమస్యలకు మూల కారణం గో సంచారం ఒక కారణమే



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం: మోటారు వాహనాలు ఢీ కొని తీవ్ర గాయాల పాలౌతున్న మూగ జీవాలు లి ఇకనైనా ఖచ్చితంగా అమలు జరగాలని స్థానికుల విజ్ఞప్తి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ.10,000 జరిమానా విధించనున్నట్లు ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ తెలిపారు. రోడ్లపై పశువులను వదిలిపెట్టడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలగడం, ప్రమాదాలు సంభవించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ చర్యల్లో భాగంగా, ఆవులను రోడ్లపై వదిలి పెట్టకుండా నియంత్రించేందుకు అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాటిల్ షెడ్ లో గోవుల ఆరోగ్య సంరక్షణ కోసం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్. రెడ్డి పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ రోడ్లపై పశువులను వదిలిపెట్టకుండా సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం, పర్యావరణం పరిరక్షణే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని అన్నారు. కాగా సుమారు ఆరు నెలల క్రితమే మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు నగరంలో గో సంచారంపై హెచ్చరికలు జారీ చేశారు. ఐతే కారణం ఏదైనా గానీ అధికారులు హెచ్చరికలు ఎవ్వరూ పట్టించుకోకుండా గోవులను యథేచ్ఛగా గోవులను రోడ్డుపై వదిలేసి పైసా ఖర్చు లేకుండా అవు పాలను పిండుకొని డబ్బులు దండుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఆవులకు ప్రకృతి సహజంగా లభించే పోషకాలు అందించ కుండా వాటి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తెసేవారే లేరు. పశు వులు పచ్చగడ్డి, ఎండుగడ్డి, తెలుగ చెక్క, ఉలవలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పశువుల దాణా తయారీ కంపెనీలు తయారు చేసిన దాణా మాత్రమే గోవులకు అందించాలనే ప్రాథమిక ఆరోగ్య సూత్రాలు కూడా పాటించని గోవుల యజమానులు పైసా ఖర్చు లేని మార్గాలు ఎంచుకుంటుంటారు. పైగా నగరంలో గో ప్రేమికులు పెట్టే ఆహారం కూడా నిబంధనలకు భిన్నంగా ఉంటుంది. మిగిలి పోయిన పిండి పదార్థాలు, చపాతీ, పరోటా, చద్దన్నం, కుళ్లిన అరటి పండ్లు, తదితరాలు గోవులకు తినిపిస్తున్నారు. ఆ విధానం మారాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఆవులు రోడ్డుపై అడ్డంగా బైఠాయించి ట్రాఫిక్ జామ్ సమస్యలకు కారణమవుతున్నాయి. పాతబస్తీలో ఇటీవల ఓ ఎద్దుని గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. సకాలంలో దానికి వైద్య సాయం అందలేదు. స్వయంగా విలేకరులు అధికారులకు సమాచారం అందించినా ఫలితం లేదనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విఎంసి అధికారులు గో సంచారంపై యజమానులకు జరిమానా విధించడం అభినందనీయమే.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య లిమైదుకూరు నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక



రాయచోటిమాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు శుక్రవారం స్థానిక మైదుకూరు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు మైదుకూరు నియోజకవర్గ ఎంఈఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లిమైదుకూరు కమిటీ:ఎంఈఎఫ్ మైదుకూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడిగా సి. ఓబులేసు, గౌరవ సలహాదారులుగా యం. లక్ష్మయ్య, వై. రవికుమార్, అధ్యక్షులుగా లక్కినేని బాబు, ఉపాధ్యక్షులుగా ఎన్. గంగులయ్య, ఎ. విజయ రావు, ప్రధాన కార్యదర్శిగా వై. బాలాజీ, సహాయ కార్యదర్శిగా టి . శివకుమార్, సి.వి. రమణయ్య, కోశాధికారిగా జి. ఆనందరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిలి. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈరి జోనస్, ప్రధాన కార్యదర్శి చల్లగాళ్ళ వెంకటరమణ, జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు యం. హరినాథ్ , ఎంఎస్పి సీనియర్ నాయకులు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప జిల్లా మైదుకూరు పర్యటన ఖరారు..



రాయచోటి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లాలో పర్యటించనున్నారు ఉదయం 10:30 కు ఉండవల్లి నివాసం నుండి 11:05 గంటలకు విజయవాడ ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. విజయవాడ ఎయిర్పోర్ట్ నుండి 11:50 నిమిషాలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. 12 గంటలకు కడప ఎయిర్పోర్ట్ నుండి 12 :10 నిమిషాలకు మైదుకూరు లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు చేరుకుంటారు 12 గంటల 20 నిమిషాలకు కేసి కళ్యాణ మండపం చేరుకొని ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు అనంతరం ప్రెస్ మీట్ 1:50 నిమిషాలకు కేసి కళ్యాణ మండపం నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వినాయక నగర్ లోని మున్సిపల్ కార్మికుల ఇంటిని సందర్శించిఇంటింటికి చెత్త సేకరణ గురించి వివరిస్తారు. 2:15 నిమిషాలకు అక్కడ నుండి బయలుదేరి నేషనల్ గ్రీన్ కాప్స్ తో కలిసి నడక తో రాయల కూడలి ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకుంటారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకుని ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శిస్తారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక లో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొంటారు... సాయంత్రం 4: 30 నిమిషాలకు హెలిపాడ్ ప్రాంగణానికి చేరుకుని 4:40 నిమిషాలకు కడప ఎయిర్పోర్ట్ చేరుకుంటారు 4: 50 నిమిషాలకు కడప ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి 5:35లో కడప విమానాశ్రయం చేరుకుంటారు అనంతరం తాడేపల్లిలోని నివాసగృహానికి 6 గంటల 15 నిమిషాలకు సీఎం చంద్రబాబు చేరుకుంటారు

## ఈ నెల 20 న కర్నూలు లో జరిగే రాయలసీమ సదస్సు ను విజయవంతం చేయండి



రాయచోటి ఈనెల 20 తేదీన కర్నూల్ లో జరిగే రాయలసీమ సదస్సును విజయవంతం చేయాలని సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ రాజ్యాంగాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి. అని పిలుపు నిస్తూ ఈ నెల 20 న సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే రాయలసీమ సదస్సు ను విజయవంతం చేయాలని సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు శుక్రవారం రాయచోటి పట్టణంలో సదస్సు కు సంబంధించిన కర్ర పత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల కు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఆయన కోరారు రాయలసీమ వాసులు ఎవరు ముఖ్యమంత్రి గా రాయలసీమ ను పట్టించుకోకుండా ఓట్లు కోసం సీట్లు కోసమే రాయల సీమ ప్రజలను వాడుకుంటున్నారు అన్నారు రాయల సీమ రైతులకు సాగునీరు అందించాలని అన్నారు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు రమణ రామాంజినేయులు ప్రసాద్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణిజం అంబేద్కర్ అంబెడ్కరిజం కు మధ్య జరిగిన ఘర్షణలో అమరుడైన రోహిత్ వేముల




తాండూరు, తెలంగాణ సేన న్యూస్ : ఈరోజు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో రోహిత్ వేముల 9వ సంస్మరణ సభ జిల్లా కన్వీనర్ వెంకటయ్య అధ్యక్షతన ప్రభుత్వ నెంబర్ వన్ స్కూల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కే.వై రత్నం హాజరై ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బండారి లక్ష్మయ్య ఆల్ ఇండియా కన్వీనర్,తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తలారి నరేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గౌరగల్ల కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు శీను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి, ఎర్ర మోహనకృష్ణ, కిష్టప్ప తదితరులు హాజరై ప్రసంగించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 2016 జనవరి 17న దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల బలవన్మరణానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కే వై రత్నం గారు మాట్లాడుతూ రోహిత్ వేముల మీద దాడి అంటే యూనివర్సిటీల మీద దాడిగా మనం చూడాలని యూనివర్సిటీ విద్యను నాశనం చేయడానికి హిందుత్వ వాదులు రోహిత్ వేముల వ్యవస్థీకృత హత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నేడు యూనివర్సిటీ విద్యనే కాకుండా ప్రాథమిక విద్య మాధ్యమిక విద్య ను ఎస్సీ ఎస్టీ బీసీలకు అందకుండా చేయడంలో భాగంగా పాఠశాలలపై దళిత టీచర్లపై హిందుత్వ హిందుత్వవాదులు దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ల వెంకటయ్య మాట్లాడుతూ రోహిత్ దళితులలో అత్యున్నత పిహెచ్డి పట్టాను పొందడానికి ప్రయత్నం చేసిన వారిలో మొదటి వారని అంతటి ప్రయత్నాన్ని సహించక హిందుత్వ వాదులు దాడులు చేశారని వాటిని తిప్పి కొట్టడానికి మనం ప్రయత్నించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులపై దాడి చేస్తే ప్రభుత్వం ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని నిందితులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ప్రజల యొక్క చరిత్రను మరుగునపరచడానికి హిందుత్వ భావజాలాన్ని కులతత్వ భావజాలాన్ని పెంపొందింప చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆ నూతన విద్యా విధానాన్ని మనమంతా వ్యతిరేకించాలని కోరారు. ఎర్ర మోహనకృష్ణ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి కాదని సావిత్రిబాయి పూలే అని దళిత బహుజనులు తెలుసుకోవాలని కోరారు ఒకవైపు సరస్వతి చదువుల తల్లి అంటూ అగ్రవర్ణాలు అగ్రకులాలు దేశం విడిచి ఇతర దేశాలకు వెళ్తున్నారని అక్కడ క్రిస్టియన్లు ముస్లింలు ఇతర మతాలకు చెందిన వాళ్ల పాఠాలు బోధిస్తుంటే సరస్వతి ఎక్కడ పోయిందని ప్రశ్నించారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి

**– వామపక్ష పార్టీలు డిమాండ్**



పెనమలూరు: పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలని, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా విజయవాడ వచ్చిన సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామంలో వామపక్షాల పార్టీల నాయకుల ఆధ్వర్యంలో యనమలకుదురు అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా గో బ్యాక్ అంటూ ఆదివారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఎం పార్టీ పెనమలూరు మండల కార్యదర్శి కాశి%శీ% మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా రాజ్యాంగబద్ధంగా ఎన్నికై హోం శాఖా మంత్రిగా వ్యవహరిస్తున్న అమిత్ షా అదే అంబేద్కర్ ని అవమానిస్తూ పార్లమెంట్లో మాట్లాడటం క్షమించరానిదని అందుకు ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ పెనమలూరు నియోజకవర్గ నాయకులు మున్నంగి నరసింహారావు మాట్లాడుతూ అమిత్ షా మాట్లాడిన మాటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పాలని, అమిత్ షా పై తగిన చర్య తీసుకోవాలని అన్నారు. రెడ్ ఫ్లాగ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు మాట్లాడుతూ కేంద్ర హోం శాఖా మంత్రి నీ వెంటనే బర్తరఫ్ చేయాలని, విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ కంటి తుడుపు చర్యగా 11 వేల కోట్లు కేటాయించి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అన్నారు. వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు చేసిన పోరాట ఫలితమే ఈ సొమ్ముల కేటాయింపు అని చెప్పారు. సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని దీనికి కార్మిక సంఘాలన్నీ ఐక్యమై పోరాడుతాయని తెలియజేశారు. సిపిఎం పార్టీ పెనమలూరు మండల నాయకులు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ కేంద్ర హోం శాఖా మంత్రి పార్లమెంటులో అంబేద్కర్, అంబేద్కర్ అని అనటం ఫ్యాషన్ అయిపోయింది అని అలా అనే దానికన్నా దేవుని తలుచుకుంటే ఏడు జన్మల పుణ్యం వస్తుందని వ్యంగ్యంగా మాట్లాడుతూ అంబేద్కర్ని అవమానించడం క్షమించరాని నేరం అని అమిత్ షా నీ వెంటనే భర్తరఫ్ చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ బాబు, మహిళా సంఘం పెనమలూరు మండల కార్యదర్శి పాతాళ లక్ష్మి, మత్స్య కార్మిక సంఘం నాయకులు వాటపల్లి శ్రీరాములు, సిపిఐ నియోజకవర్గ నాయకులు కొప్పుల కోటేశ్వరరావు, వాటపల్లి ఇశ్రాయేలు, రెడ్ ఫ్లాగ్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల విజయబాబు, రైతు సంఘం నాయకులు మాదు నాగేశ్వరరావు, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పిల్లి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**– 25న సంగారెడ్డి లో బహిరంగ సభ**

**– పాలడుగు ప్రభావతి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు**




సంగారెడ్డి, తెలంగాణ సేన న్యూస్ : సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు కనగల్ మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు

ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కనగల్ మండల సిపిఎం మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యులు కందుల సైదులు సుల్తానా, బోగారి బిక్షం రాంబాబు వెంకన్న నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ఏఐటీయూసీ లో చేరికలు...

**– సంఘాలను బలోపేతం కోసం కార్మికులు ఐక్యంగా ఉండాలి.....**

**– ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు...**




సూర్యాపేట, జనవరి 19, తెలంగాణ సేన న్యూస్: కార్మిక చట్టాలను రద్దుచేసింది చేసేందుకు కేంద్ర, ప్రభుత్వం ప్రయత్నాలు చేశాడని వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉండాలని ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్ష భవనంలో ఏఐటియూసి ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన టిప్పర్ లారీ డ్రైవర్లు 100 మందిని ఎఐటియుసి సంఘంలోకి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఐటియుసి సాధించిన 42 కార్మిక చట్టాలను నరేంద్రమోదీ ప్రభుత్వం సవరణల పేరుతో రద్దు చేసే ప్రయత్నం చేశాడు. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను నిర్వీర్యం చేసి కార్మికుల పొట్ట కొట్టేందుకు కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలు, ఆదాని, అంబానీ సంస్థల బాగు కోసం కార్మిక చట్టాలను సవరణలు చేయడంతో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్ల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటియూసి పోరాట ఫలితమే కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎండి జానీ మియాను శాలువతో ఘన సత్కరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ గుగులోతు రాజారాం, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏఐటీయూసీ ప్రాంతీయ గౌర అధ్యక్షులు చామల అశోక్ కుమార్, ఎండి జానీ మియా, గాలి కృష్ణ, తాళ్ల సైదులు, టిప్పర్ లారీ డ్రైవర్స్ నరేష్ నాగరాజు లింగస్వామి యాదగిరి కృష్ణ పాషా బ్రహ్మాచారి, సైదులు తదితరులు డ్రైవర్స్ పాల్గొన్నారు.

# బిజెపి కేంద్ర ప్రభుత్వ జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేసి ఎం ఎస్ పి చట్టం రైతు రుణమాఫీ రైతులకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలి

**– రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : నూతన జాతీయ మార్కెటింగ్ను ప్రైవేట్ పరం కేంద్ర ప్రభుత్వం చేసింది. దానిని ఉపసంహరించుకోవాలి మూడు వ్యవసాయ చట్టాలు 2021 లో రద్దు చేసిన చట్టాలలో ఇది ఒకటి రద్దు చేసిన చట్టాన్ని దొడ్డిదారిన మళ్లీ తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. దీనిని వెంటనే రద్దు చేయాలి. రైతు డిమాండ్ల అమలకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న దేశ రైతు నాయకులు జగీత్ సింగ్ దల్లేవాల్ కు ప్రాణహాని జరగకుండా కాపాడాలి. ఏమైనా జరిగితే కేంద్ర ప్రభుత్వాన్ని బాధ్యత వహించాలి రాష్ట్రంలో %= = =% వివిధ కంపెనీలను ఏర్పాటు చేస్తూ సన్న, చిన్న కారు రైతు భూముల నుండి వెళ్ల గొట్టే కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేయాలి. నిర్వాసిత రైతులకు ఇంటికి ఇల్లు భూమికి భూమి ఇంటికో ఉద్యోగం ఇచ్చే 2013 సంవత్సరం చట్టాన్ని అమలు చేయాలి. కౌలు రైతులు రాష్ట్రంలో 23 లక్షల రైతులు ఉన్నారు వీరికి 2011 సంవత్సరం చట్టాన్ని అమలు చేయాలి. లేదంటే కుటుంబానికి మూడెకరాల భూమిని ఇవ్వాలి. రాష్ట్రంలో భూమి సమస్యలు పోడు భూముల సమస్యలను పరిష్కారం చేస్తానని అంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి రైతులు గెలిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భూమి, మరియు పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి. రాష్ట్రంలో 30 ఇతనాల కంపెనీల వల్ల సన్నా,సిన్న కారు రైతలకు తీవ్ర నష్టం జరుగుతుంది. కనుక ఇథనాల కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ రైతాంగ సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ రైతు సమస్యలను పట్టించుకోకుండా ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ఒక రైతు నాయకుడు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చావు బతుకులలో ఉన్నాడు కాబట్టి వెంటనే దేశ రైతాంగ సమస్యలను పరిష్కారం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ హైదరాబాద్ కన్వీనర్ రాంబాబు, తెలంగాణ రైతంగ సమితి కార్యదర్శి ఇంద్రసేన, తెలంగాణ రైతాగసమితి నాయకులు లక్ష్మీపతి, సామాజిక తెలంగాణ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు పరశు రాజు, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "చిత్తారమ్మ అమ్మవారి" సేవలో సంక్షేమ నేత, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు...

**– చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్ :, 125 –గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ స్వర్ణోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు, మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి గారు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కోరిన కోరికలు నెరవేరుస్తూ కొలిచిన వారి కొంగుబంగారంగా భక్తులచే పూజలు పూజలందుకుంటున్న చిత్తారమ్మ దేవి అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. భక్తులకు ఎటువంటి జాతరను ప్రతి సంవత్సరంలాగే విజయవంతం చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఆలయ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**– 1980 గజ్వేల్ ప్రభుత్వ పాఠశాల 10వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో 1980 – 81 సంవత్సరం గజ్వేల్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించారు, విద్యా బుద్దులు నేర్పిన అధ్యాపకులకు సన్మానం చేసి, జ్ఞాపిక అందజేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ఎన్ బి ప్రభాకర్,మాట్లాడుతూ దాదాపు 45 సంవత్సరాల క్రితం గజ్వేల్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరం ఒకచోట కలవడం సంతోషంగా ఉందని, కష్ట సుఖాలను నెమరు వేసుకొని ప్రతి సంవత్సరం ఇలాగే అందరం ఒకచోట కలుసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఇంత మంచి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన నిర్వాహకులను తోటి మిత్రులను అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎండీ రహీం పాషా జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎండీ రహీం పాషా జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకావర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ,కోలన్ రాజశేఖర్ రెడ్డి ,ఎండీ జాకీర్ ,బల్ రెడ్డి ,మల్లికార్జున్ ,సిద్దనోల సంజీవ రెడ్డి ,నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ,

# సంక్షేమ పథకాల్లో అగ్రభాగం ఆడపడుచులకే

**– మహిళలకు కాంగ్రెస్ లోనే ఉన్నత పార్టీ పదవులు**

**– సోలార్ ప్లాంట్స్, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే సిలెండర్, ఇళ్లు, రేషన్ కార్డులు అమ్మలకే: కే ఎల్ ఆర్**



మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్: మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కందుల సమతా ప్రకాష్ ను కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అభినందించారు. తుక్కుగూడ కే ఎల్ ఆర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... హస్తం పార్టీ, సోనియాగాంధీ గారి నాయకత్వంలో ఆడపడుచులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని కొనియాడారు. భవిష్యత్ లో మహిళలకు అధిక రిజర్వేషన్లు, పదవులు, ఉన్నత స్థానాల్లో అవకాశాలు వస్తాయని... వాటన్నింటినీ బాధ్యతతో అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు కిచ్చెన్న. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఎంతో నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు మహేశ్వరం నియోజకవర్గంలో మహిళా నాయకత్వం బలోపేతం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్లల్లో అధిక సీట్లు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 సిలెండర్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, పదవులపై ఎక్కువ ప్రచారం చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ ప్రక్షాళన జరగాల్సిందే

- నేటి ఆంధ్ర పాలకులతో ఆకలి - అప్పులు వెంటాడుతున్నాయి
- ఆంధ్రప్రదేశ్ కు నిధులు వరద అంటు కార్పొరేట్ కధనాలు
- ఆంధ్రులను బిక్షగాళ్ల గానే ఉంచటం కార్పొరేట్ రాజకీయ కుట్ర
- మేడా శ్రీనివాస్ ,రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్



రాజమండ్రి, తెలంగాణ సేన న్యూస్ : మోడీ పాలన - చంద్రబాబు కూటమి తో ఆంధ్రప్రదేశ్ కు భవిష్యత్ లేదని ఆంధ్రులు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆవేదన వ్యక్త పరిచారు. ఆంధ్ర రాష్ట్రంలో విప్లవాత్మక చైతన్యంతో మహోన్నతమైన రాజకీయ ప్రక్షాళన జరగాలి . లేకుంటే కార్పొరేట్ రాజకీయ పాలకుల దోపిడి, అఘాయిత్యాలతోనే మన రాష్ట్రం నిత్యం ఆకలి , దారిద్ర్యంతో జీవితాలు తెల్లారిపోతున్నాయని గమనించాలి . గత 30 ఏళ్ల పై భడి దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కృషి చేసిన పాలకులును , రాజకీయ పార్టీని ఆంధ్రులు చూడలేకపోయారని , ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ లో నాటి , నేటి పాలకులు అందరూ హైదరాబాద్ రాజాకార్ ల వారసులను తలపించే పాలనతో రాక్షస క్రూర పాలనను సాగిస్తున్నారు . ఆంధ్రుల సంపదను ఆంధ్రులకే అర కోర పంచుతూ గొప్ప పాలకుల వలే కీర్తింప బడుతుండటం ఆంధ్రుల దురదృష్టం కాదా ! మేధావుల సంపదగా పేరు గాంచిన ఆంధ్రప్రదేశ్ లో నేడు మేతావులు సంచరించటమే అందుకు కారణం . కనీస వసతులు , మౌలిక సదుపాయాలను సైతం ప్రజలకు చేరువ చేయలేని దద్దమ్మలు , అసమర్థులు నేడు పాలకులుగా చెలామణి అవుతూ కిరాయి చరిత్రకు మూల పురుషులుగా నిలుస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ లో నేడు వెలసిన 70% విగ్రహాల చరిత్ర అంతా ఒక బూజు లాంటిదని , వారికి జయంతిలు, వర్ధంతిలు ఎందుకు చేస్తారో , ఎందుకు చేయాలో మెజార్టీ ఆంధ్రులకు తెలియదని , కార్పొరేట్ రాజకీయ పార్టీ లన్ని అంతర్గత కూటమిగా ఏర్పడి రాష్ట్ర భవిష్యత్ ను దోచుకుంటు శాసన కర్తలుగా ఉనికి చాటుకుంటున్నారు . ప్రస్తుతం వారి సొంత ప్రభలు చాటుకుంటున్న కార్పొరేట్ రాజకీయ శక్తుల అధినేత లంత కార్పొరేట్ శక్తులకు కూలి వాళ్ళే నని , వారి సూచనల మేరకు మాత్రమే పాలన జరగాలి. లేకుంటే రోజుల్లో పదవికి, ఆ ప్రభుత్వానికి కాలం చెల్లటం మనం చూస్తున్న నిజాలు కావా అని ఆయన గుర్తు చేసారు. మోడీ పాలనలో ఆంధ్రప్రదేశ్ లో పేదరికం రోజు రోజుకు పెరిగిపోతుందని , మోడీ కార్పొరేట్ శక్తులకు ఒక ఏజెంట్ మాదిరి పని చేస్తున్నారని , లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్ నుండి పన్నుల రూపంలో మోడీ సర్కార్ వసూలు చేస్తుందని , 15 వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు కేంద్రం వివిధ రాష్ట్రాలకు 1 లక్షా 73 వేలు కోట్లు నిధుల విడుదల చేయగా అందులో దక్షిణాది రాష్ట్రాలకు 27 వేల 336 కోట్లు విడుదల చేసి తీవ్ర ద్రోహం చేసారు . ఒక్క ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికే 31 వేల కోట్లు కేటాయించి మోడీ సర్కార్ పక్షపాతం చూపారు . ఆంధ్రప్రదేశ్ కు 7.2 కోట్లు , తెలంగాణాకు 3,635 కోట్లు మాత్రమే కేటాయించి తెలుగు రాష్ట్రాలపై విషం కక్కారు . దేశ వ్యాప్తంగా కేంద్రానికి ఎక్కువ శాతం పన్నులు చెల్లించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాలను మోడీ సర్కార్ మరువటం దురదృష్టం అని , 15 వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం జరిగినా చంద్రబాబు కూటమి మౌనం వహించటం కూటమి అసమర్థతను చాటుకుంటుంది . తెలంగాణాలో కాంగ్రెస్ సర్కార్ వున్నప్పటికి ఆ రాష్ట్రానికి అతి తక్కువ నిధులు కేటాయించినా రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించటం వెనుక ఓటుకు నోటు కేసే ననే అనుమానాలు నివృత్తి అవుతున్నాయి. నిధులు కేటాయింపుల్లో చంద్రబాబు కూటమి వ్యవహార శైలిపై ఆంధ్రుల్లో తిరుగుబాటు తథ్యం అని ఆయన హెచ్చిరించారు . ఆంధ్రప్రదేశ్ మోయలేని అప్పులతో బక్క చిక్కి పోతుంటుంటే కొన్ని కార్పొరేట్ మీడియా శక్తులు కార్పొరేట్ రాజకీయ పార్టీ లకు భజన చేస్తు ఆంధ్రప్రదేశ్ కు వేల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని , నిధుల వరదలు అంటు కార్పొరేట్ మీడియా కధనాలతో జర్నలిజానికి గ్లోబల్ కంపు కొట్టిస్తున్నారని , కార్పొరేట్ మీడియాకు చిత్తశుద్ధి వుంటే ప్రత్యేక హోదా , విభజన హామీల కోసం, ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన రెవిన్యూ వాటా కోసం , పునర్విభజన చట్టంలో జరిగిన అవక తవకల పై వార్త కధనాలు వ్రాయాలని, కార్పొరేట్ వార్త కధనాలతో నిజమైన జర్నలిజానికి పాతర వేస్తున్నారని , ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం జారి చేసినవన్ని అప్పులు గానే ఇచ్చారని , మన రాష్ట్రానికి హక్కుగా చెందాల్సిన ఏ ఒక్క గ్రాంటు నేటి వరకు ఇచ్చిన దాఖలాలు లేవని , అప్పులను నిధులు అంటు కార్పొరేట్ వార్త కధనాలు అచ్చు వేస్తు రాష్ట్ర భవిష్యత్ కు మోకాలు అడ్డు పెట్టడం ప్రజా ద్రోహంగా బావించాలని , కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రుల తరుపున అడగాల్సిన చంద్రబాబు కూటమి నిశ్శబ్దం వెనుక కారణాలు ఏమిటో తెలియాల్సిన అవసరం వుందని , ప్రత్యేక హోదా , విభజన చట్టం హక్కులను , ఇతర అభివృద్ధి , సంక్షేమం కోసం చంద్రబాబు కూటమి సర్కార్ మోడీని ప్రశ్నించి సాధించాలని ఆయన డిమాండ్ చేసారు . ఎంతో విలువైన సంపద గల ఆంధ్ర రాష్ట్రంపై కొన్ని విదేశీ , స్వదేశీ శక్తులు కుట్రలు చేస్తున్నారని , ఈ శక్తులకు మోడీ సర్కార్ సాగిల పడి ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తుందని , వివిధ కుంబకోణాల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ కూటమి సర్కార్ మోడీకి బాంచన్ అంటు ఆంధ్రులను బక్ష గాళ్ళ మాదిరి తయారు చేస్తున్నారని , భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేని ప్రకృతి సంపద ఒక్క ఆంధ్ర రాష్ట్రం లోనే ఉండటం ఆంధ్రుల అదృష్టం అయినప్పటికి పాలకుల మోసాలకు శాపంగా బలైతుందని , మన రాష్ట్ర సంపద తోను , మన తెలుగు రాష్ట్రాలు కేంద్రానికి చెల్లిస్తున్న పన్నుల తోను మొత్తం 60% భారతదేశం యొక్క ఆర్థిక బడ్జెట్ నడుస్తుందని , అంత గొప్ప సిరి సంపదలు గల ఆంధ్రప్రదేశ్ కు మోడీ సర్కార్ అన్యాయం చేస్తుందని , అత్యంత ప్రకృతి శక్తి గల ఆంధ్ర రాష్ట్రంలో కార్పొరేట్ శక్తుల ఆగడాలకు కళ్లెం వేయాల్సిన సమయం ఆసన్నమైనదని , ఆంధ్రులు అందరు కార్పొరేట్ రాజకీయ పార్టీల మత్తు నుండి బయటకు వచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలే ముఖ్యంగా నేటి కలుషిత రాజకీయాలను ప్రక్షాళణ చేసే దిశగా ఉద్యమ రాజకీయ పార్టీ లన్ని ఏకం కావాలని , విద్యార్థులు, యువత ఈ మహోన్నతమైన ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు . ఈ సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యూలర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు , డి వి రమణ మూర్తి , ఎమ్ డి హుస్సేన్, దుడ్డే సురేష్, వర్ధనపు శరత్ కుమార్ , దుడ్డే త్రినాద్ , మాసా అప్పాయమ్మ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , లంక వీర వెంకట సత్యనారాయణ , సుంకర వెంకట భాస్కర రంగారావు , అడపా దేవుడు , చల్లా శివ దుర్గారావు , చాల్లా సాంబశివరావు, చల్లా అఖిల్, చల్లా వంశీ తదితరులు పాల్గొనియున్నారు

# మహా.. హైదరాబాద్!

హైదరాబాద్ సిటీ, జనవరి 18: రాష్ట్ర రాజధాని నగరం మరింతగా విస్తరించనుంది. త్వరలో నిర్మాణం జరుపుకోనున్న రీజీనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను కూడా దాటి ముందుకు వెళ్లనుంది. హైదరాబాద్‌తోపాటు మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో కేంద్రీకృతమైన అభివృద్ధిని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా హెచ్ఎండీఏ పరిధిని పెంచి.. మరికొన్ని జిల్లాలను చేర్చాలని కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఆర్ఆర్ఆర్‌కు అవతల ఐదు కిలోమీటర్ల వరకు హెచ్ఎండీఏ పరిధి పెరగనుంది. తద్వారా.. ప్రస్తుతం 7,257 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న హెచ్ఎండీఏ పరిధి.. ఏకంగా 12 వేల నుంచి 13 వేల చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశాలున్నాయి. సుమారు ఐదారు వేల చదరపు కిలోమీటర్ల పరిధి అదనంగా పెరగనుంది. దాదాపు 17 ఏళ్ల తర్వాత హెచ్ఎండీఏ పరిధి పెరగనుండడంతో హైదరాబాద్‌ను ఆనుకొని ఉన్న పది జిల్లాల్లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుంది. ఇప్పటికే రీజినల్ రింగ్ రోడ్డు రాకతో శివారు ప్రాంతాల భూములకు డిమాండ్ పెరగగా.. హెచ్ఎండీఏ పరిధి పెరుగుతుండడం మరింత అభివృద్ధికి బాటలు వేయనుంది. త్వరలో హెచ్ఎండీఏ బోర్డులో, రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చించి విస్తరణ ప్రతిపాదనల్ని ఆమోదించే అవకాశాలున్నాయి. హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం 50 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా)ని 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటు చేశారు. అనంతరం నగర విస్తరణకు అనుగుణంగా 2008లో హుడాను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)గా మార్పు చేస్తూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో హెచ్ఎండీఏ పరిధి 7,257 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. అందులో హైదరాబాద్ జిల్లాతోపాటు ఉమ్మడి జిల్లాలైన రంగారెడ్డి, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక జిల్లాల పునర్విభజనతో హెచ్ఎండీఏ పరిధి పెరగకపోయినా.. ఐదు జిల్లాలు ఏడు జిల్లాలుగా మారాయి. వీటిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలున్నాయి. ఇక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న షాద్‌నగర్.. రంగారెడ్డి జిల్లాలోకి రావడంతో మహబూబ్‌నగర్ జిల్లా హెచ్ఎండీఏలో లేకుండా పోయింది. దీంతో ప్రస్తుత హెచ్ఎండీఏ పరిధి.. ఏడు జిల్లాలు, 74 మండలాలు, సుమారు వెయ్యి గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మునిసిపాలిటీలతో కూడి ఉంది.

# కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

వరంగల్: ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు.

## తిరుమలలో ఇటీవలి ఘటనలపై దృష్టి సారించిన కేంద్ర హోంశాఖ

ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలకు సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై కేంద్ర హోంశాఖ దృష్టిసారించింది. కొన్ని రోజుల కిందట తిరుపతిలోని టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించడం తెలిసిందే. పెద్ద సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. అటు, తిరుమలలో లడ్డూ కౌంటర్ వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనల వెనుక కారణాలు తెలుసుకునేందుకు కేంద్ర హోంశాఖ రంగంలోకి దిగింది. కేంద్ర హోంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ జనవరి 19, 20 తేదీల్లో తిరుమలలో పర్యటించనున్నారు. తిరుపతి తొక్కిసలాట ఘటన, లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాదం వివరాలు తెలుసుకోనున్నారు. జిందాల్ తన పర్యటనలో టీటీడీ అధికారులతో భేటీ కానున్నారు. అనంతరం, కేంద్ర హోంశాఖకు నివేదిక అందించనున్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ




ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్ అంశంగా మారిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఆ సంస్థను పునరుద్ధరించేందుకు ఉద్దీపన ప్యాకేజిని ప్రకటించడంపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దాదాపు రూ. 35 వేల రుణభారం, నష్టాలతో సతమతమవుతున్న ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ. 11,440 కోట్ల ప్యాకేటీ కేటాయించింది. ఈ మొత్తం సరిపోదని, ఇది మొదటి ప్యాకేజి మాత్రమేనని కేంద్ర మంత్రులు కూడా స్పష్టం చేశారు. అయితే మొదటి ప్యాకేజితో ఆగస్టు వరకు సంస్థలోని 3 బ్లాస్టింగ్ ఫర్నేస్‌లను పనిచేయిస్తూ పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యమని, తద్వారా సంస్థలను లాభాల బాట పట్టిస్తూ మెల్లమెల్లగా అప్పులు తీర్చుకుంటూ పోతూ గాడిలో పెట్టాలన్నది తమ లక్ష్యమని కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ టీవీ9తో తెలిపారు. పూర్తిగా 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన %=×చీూ%లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రైవేటీకరించాలని గతంలో నిర్ణయించిన కేంద్రం.. ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకుందని స్పష్టమవుతోంది. వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొస్తూ 3 చట్టాలను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళన నేపథ్యంలో వెనక్కి తగ్గి.. ఆ చట్టాలను ఉపసంహరించుకోవడం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో రెండోసారి తన నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తగ్గినట్టయింది.

## కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభం



పోలవరం.. దశాబ్దాల ఆంధ్రుల కల. ఏళ్లకు ఏళ్లు గడిచిపోతున్నాయ్. ప్రభుత్వాలు మారుతున్నాయ్. కానీ ప్రాజెక్ట్ నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. అయితే ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసే విషయంలో కీలక ముందడుగు వేసింది చంద్రబాబు సర్కార్. పోలవరం తమకు అత్యంత ప్రాధాన్యత. జనవరి నుంచి పనులు మొదలు పెడతాం. ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కిస్తామని మొదటి నుంచీ చెప్తూ వచ్చిన చంద్రబాబు.. చెప్పినట్టుగానే పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. 2020 వరదల్లో కొట్టుకుపోయిన డయాఫ్రం వాల్ స్థానంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి.. ప్రాజెక్ట్‌ను రీ స్టార్ట్ చేసింది కూటమి ప్రభుత్వం. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది. దీనికి సంబంధించిన భూమిపూజ, హోమాన్ని కూడా నిర్వహించారు.

### ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమంతో డయాఫ్రమ్ వాల్

వాస్తవానికి 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేసింది. అయితే 2020లో వచ్చిన వరదల కారణంగా డయాఫ్రంవాల్ దెబ్బతిన్నది. ఇసుక కోతకు గురై అగాథాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. దీని కోసం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమంతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరగనుంది. ఈ డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం జర్మనీ నుంచి ట్రెంచ్ కట్టర్లు, భారీ గ్రేబర్లు, డిశాండింగ్ యంత్రాలు కూడా వచ్చాయి. కొత్త డయాఫ్రం వాల్ కోసం 990 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. 1396 మీటర్ల పొడవు.. ఒకటిన్నర మీటర్ల మందంతో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కనిష్టంగా 20 మీటర్లు.. గరిష్టంగా 90 మీటర్ల లోతు నుంచి వాల్ నిర్మాణం చేపడతారు. పాత డయాఫ్రమ్ వాల్‌కు 6 మీటర్ల ఎగువన కొత్త నిర్మాణం చేపట్టింది కూటమి ప్రభుత్వం. డయాఫ్రం వాల్ సగం నిర్మాణం పూర్తి కాగానే సమాంతరంగా దాని పైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూల్ జారీ చేసింది. కేంద్రం సాకారంతో పోలవరాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టాలెక్కిస్తోంది. రెండేళ్లలోనే పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు సీఎం చంద్రబాబు. బనకచర్లకు పోలవరాన్ని అనుసంధానం చేస్తే రాష్ట్రానికి ఇబ్బందే ఉండదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెంకటేశ్వరస్వామి పాదాల చెంతకు గోదావరి నీళ్లను తరలించి రాయలసీమ రుణం తీర్చుకోవడమే తన జీవిత ఆశయం అంటున్నారు సీఎం చంద్రబాబు. నదుల అనుసంధానంలో పోలవరం ప్రాజెక్టే అత్యంత కీలకం. ఈ పోలవరం పూర్తి కావాలంటే డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా పూర్తి కావాలి. అందుకే అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసిన జాతికి అంకితం చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోంది చంద్రబాబు సర్కార్.

# పోలీస్ స్టేషన్లో లేడీ కానిస్టేబుల్ మొబైల్ మాయం

ఏదైనా వస్తువు చోరీ జరిగితే పోలీసులను ఆశ్రయిస్తాం.. దీంతో పోలీసులు రంగంలోకి దిగుతారు.. ఆధారాలను సేకరించి.. దొంగలను పట్టుకుంటారు.. చోరీ సొత్తు రికవరీ చేసి ఆ దొంగను కటకటాల వెనక్కు పంపుతారు. మరి పోలీసుల వస్తువులే చోరీకి గురైతే..? అది కూడా ఏకంగా పోలీస్ స్టేషన్ లోనే దొంగతనం జరిగితే..? అదే జరిగింది విశాఖ జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్లో.. మహిళా కానిస్టేబుల్ మొబైల్ ను నొక్కేశాడు ఓ వ్యక్తి..వివరాల్లోకి వెళ్తే.. జనవరి 13.. భోగి రోజు.. పండగ కావడంతో ఓ మహిళా కానిస్టేబుల్ దువ్వాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ముగ్గులు వేస్తోంది. ఇదే సమయంలో తన సెల్ ఫోన్ను టేబుల్ పై పెట్టింది. అయితే.. పెదగంట్యాడ మండలం నమ్మిదొడ్డి జంక్షన్ వద్ద పేకాట శిబిరం నడుస్తోంది. కొంతమందిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు పోలీసులు. దువ్వాడ పోలీస్ స్టేషన్లో పెట్టారు. అయితే ష్యూరిటీ కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మానేపల్లి సత్యనారాయణ అనే వ్యక్తి.. చేతివాటం చూపించాడు. మొబైల్ ఫోన్‌తో మెల్లగా అక్కడ నుంచి జారుకున్నాడు. దీంతో మొబైల్ కోసం టేబుల్ పై చూసిన ఆ మహిళా కానిస్టేబుల్ అవాక్కయింది. అక్కడ పెట్టిన మొబైల్ కనిపించకపోవడంతో కంగారు పడింది. పోలీస్ స్టేషన్లో తన సిబ్బందికి అడిగింది. ఎవరు దగ్గర లేకపోవడంతో.. పోలీస్ స్టేషన్ ఆవరణలో వెతికింది. ఎక్కడా ఆ మొబైల్ కనిపించలేదు.సిబ్బంది అంతా కలిసి సిసి ఫుటేజ్ చెక్ చేయాలని నిర్ణయించారు. చెక్ చేసేసరికి.. సీసీ ఫుటేజ్ లో సెల్ఫోన్ ను మెల్లగా తస్కరించి జేబులో పెట్టుకుని జారుకున్న ఆ వ్యక్తి దృశ్యాలు రికార్డ్ అయ్యాయి.




నిందితుడు వడ్లపూడి ప్రాంతానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తిగా గుర్తించారు. అతడిని వెతికి పట్టుకొని మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. అయితే అప్పటికి సిమ్ కార్డును తీసి పడేసినట్టు గుర్తించారు. నిందితుడు పై కేసు నమోదు చేశారు పోలీసులు. పోలీస్ స్టేషన్లోనే చోరీ చేస్తాడా..? అది కూడా కానిస్టేబుల్ కు చెందిన సెల్ఫోన్..! వాడికి ఎంత ధైర్యం రా బాబు అంటూ అనుకున్నారు అదే పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది.

# దళారుల బెడదకు చెక్..!

తిరుమల శ్రీ వెంకటేశ్వరుడు.. ఆపద మొక్కుల స్వామి. అందుకే క్షణం పాటు వెంకన్న దర్శనం దొరికితే చాలు అన్నది భక్తుల ఆశ. అందుకే ఎన్నో వ్యయ ప్రయాసలు లెక్క చేయక శ్రీవారి దర్శనం కోసం పరితపిస్తారు. అయితే భక్తుల అవసరం తిరుమల కొండలో కొందరు దళారీలకు ఆదాయ వనరుగా మారిపోతుంది. భక్తులను దర్శనం వసతి కల్పిస్తామంటూ బురిడీ కొట్టించే కొందరు దళారీలు తిరుమల కొండపై దందా కొనసాగిస్తున్నారు. భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. భక్తులను వరుసగా మోసగిస్తున్న దళారీల భరతం పడుతున్న విజిలెన్స్ వింగ్ కొరడా ఝులిపిస్తోంది. ఇందులో భాగంగానే మూడ్రోజుల క్రితం ఇంటి దొంగల చేతివాటాన్ని గుర్తించింది. రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన నకిలీ టికెట్లతో భక్తులకు స్వామి వారి దర్శనం చేయించిన దళారీలను పట్టుకుంది. అనుమానంతో వైకుంఠ క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను విచారించిన విజిలెన్స్ వింగ్ ముఠా గుట్టురట్టు చేసింది. అగ్నిమాపక సిబ్బంది మణికంఠ సహాయంతో నకిలీ టికెట్లను తయారు చేస్తున్న వైనం బయట పెట్టింది. హైదరాబాద్, పొద్దుటూరు, బెంగళూర్ భక్తులు సుమారు 11 మంది నుంచి రూ 19 వేలు వసూలు చేసిన ఇంటి దొంగలను పట్టుకుంది విజిలెన్స్ విభాగం. తిరుపతికి చెందిన టాక్సీ డ్రైవర్లు శశి, చెన్నై జగదీష్, అగ్నిమాపక శాఖలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ మణికంఠ, కౌంటర్ సిబ్బంది లక్ష్మీపతి, మరో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ భాను ప్రకాష్ లను విచారించిన విజిలెన్స్ వింగ్, తిరుమల 1 టౌన్ పీఎస్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తుండగా రెండ్రోజుల క్రితం తిరుమలలో మరో దళారీ దందా ను విజిలెన్స్ వింగ్ బయట పెట్టింది.దర్శనం, వసతి పేరుతో బెంగుళూరుకు చెందిన భక్తుల నుంచి రూ 1.31 లక్షలు వసూలు చేసిన వేణుగోపాల్ అనే దళారీ బాగోతాన్ని బయట పెట్టింది. భక్తుల నుంచి డబ్బులు కాజేసిన వేణుగోపాల్



ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకోవడంతో మోసం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి దర్శనం కోసం 16న బెంగళూరు భక్తులను తిరుమలకు రమ్మని చెప్పిన దళారీ వేణుగోపాల్ అసలు రంగు వాళ్ళకు కొండకు చేరాక బయట పడింది. మొసపోయినట్లు గుర్తించిన బెంగుళూరు చెందిన 7 మంది భక్తులు టీటీడీ ఉద్యోగి నంటూ పరిచయం చేసుకున్న వేణుగోపాల్ మోసగించినట్లు నిర్ధారించుకున్నారు.

దీంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది వద్ద మొరపెట్టుకున్నారు. ఈ మేరకు భక్తుల ఫిర్యాదుతో వెలుగులోకి వేణుగోపాల్ ఘరానా మోసం బయటపడగా ఈ మేరకు విజిలెన్స్ అదికారులు విచారణ చేపట్టారు. గతంలోనూ వేణుగోపాల్ ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు తిరుమల -1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయింది. ఇలా తిరుమలలో భక్తులను మోసగిస్తున్న దళారీల దందాకు చెక్ పెడుతున్న విజిలెన్స్ వింగ్ టెక్నాలజీని వినియోగించి భక్తులను మోసగిస్తున్న దొంగల ముఠాల భరతం పడుతోంది.

# వెనుకనుంచి ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

పొగ మంచు ప్రాణాలు తీస్తోంది.. హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవేపై తాజాగా.. మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. రెండు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొని.. ఇద్దరు మరణించారు.. ఎదురుగా వెళ్తున్న బస్సును.. వెనుకనుంచి వస్తున్న మరో బస్సు ఢీకొట్టింది.. ఈ ప్రమాదం సూర్యాపేట ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర చోటుచేసుకుంది.. 65 మలుపు దగ్గర ట్రావెల్స్ బస్సులు ఢీకొట్టుకున్నాయి. యోలో ట్రావెల్స్ బస్సును.. జింగ్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది.. ప్రమాదం ధాటికి జింగ్ ట్రావెల్స్ బస్సు ఎదుట అద్దంలో నుంచి క్లీనర్ ఎగిరి బస్సు కింద పడ్డాడు.. దీంతో అతను అక్కడికక్కడే మరణించాడు.. మృతుడు క్లీనర్ సాయిగా గుర్తించారు.. అయితే.. యోలో బస్సులో కూడా మరో ప్రయాణికుడు గుండెపోటుతో మృతిచెందాడు.. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణీకులకు గాయాలయ్యాయి.. సమచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.. క్షతగాత్రులను సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పొగమంచు, అతివేగం, నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే.. గుండెపోటుతో మరణించిన వ్యక్తి పేరు తెలియాల్సి ఉంది.. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## 25, 26 తేదీల్లో ఇండోనేషియా అధ్యక్షులు పర్యటన



న్యూఢిల్లీ : ఈ నెల 25, 26 తేదీల్లో ఇండోనేషియా అధ్యక్షులు ప్రబోవా సుబియాంటో దేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు 76వ రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ఆయన రెండు రోజులు దేశంలోనే ఉంటారు. 2024 అక్టోబర్‌లో ప్రబోవా సుబియాంటో ఇండోనేషియా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. భారత్‌లో ఆయన అడుగుపెట్టడం ఇదే తొలిసారి అని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు దోహదపడుతుందని తెలిపింది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలను చర్చించడానికి అవకాశాన్ని కల్పిస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. సుబియాంటో 2020లో ఇండోనేషియా రక్షణ మంత్రిగా న్యూఢిల్లీని సందర్శించారు. 1950 నుంచి భారత్ తన మిత్ర దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. 1952, 53, 66ల్లో మాత్రమే విదేశీ అతిథులు లేకుండా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. 2024లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎస్–సిసి ముఖ్య అతిథిగా వచ్చారు. 2021, 2022 సంవత్సరాల్లో కరోనా కారణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథులను ఆహ్వానించలేదు.

# నాథన్ అండర్సన్ సంచలన నిర్ణయం

## లక్ష్యం పూర్తయ్యిందని ప్రకటన

అదానీ గ్రూపు అక్రమాలు, డొల్ల కంపెనీలపై సంచలన రిపోర్ట్‌ను విడుదల చేసిన అమెరికన్ షార్ట్ సెల్లర్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ అనూహ్య నిర్ణయం తీసుకుంది. తమ సంస్థ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు హిండెన్‌బర్గ్ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ ఒక లేఖలో స్పష్టం చేశారు. దీనిని కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. "గతేడాది నుంచి నేను నా కుటుంబం, స్నేహితులు, మా బృందంతో చర్చించి, హిండెన్ బర్గ్ రీసెర్చ్ కార్యకలాపాలు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నాను. మేము చేస్తోన్న పనులకు సంబంధించిన ఐడియాలు, లక్ష్యం పూర్తి కావటంతో ఈ నిర్ణయానికొచ్చాం. దీని వెనక ఎలాంటి బెదిరింపులు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలు లేవు" అని అండర్సన్ వివరించారు. తన బృందం మంచి స్థాయికి చేరుకునేందుకు సాయపడతానన్న ఆయన.. ఇక తన భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతానని చెప్పారు. హిండెన్‌బర్గ్ సంస్థను 2017లో పది మంది ఉద్యోగులతో అండర్సన్ ప్రారంభించారు. అమెరికాలోని న్యూయార్క్ కేంద్రంగా ఇది పని చేస్తోంది. ఆర్థిక రంగంలో మానవ నిర్మిత కృత్రిమ విపత్తులను గుర్తిస్తామని తెలిపింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ కంపెనీలలో జరిగే అవకతవకలు, మోసాలను గుర్తించటం, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్‌లను విశ్లేషించటం పనిగా పెట్టుకుంది. ఈ కంపెనీ షార్ట్ సెల్లింగ్‌లలోనూ పెట్టుబడులు పెడుతుంది. ఈ సంస్థ విడుదల చేసిన నివేదికలు భారత్, యూరోపియన్ దేశాల్లో, ఇతర ప్రపంచ స్టాక్ మార్కెట్‌లోనూ సంచలనంగా మారింది. హిండెన్‌బర్గ్ సంస్థకు 60కి పైగా దేశాల్లో నెట్‌వర్క్ ఉంది. ఈ దేశాల్లోని మాజీ టాప్ బ్యూరోక్రాట్లు, కార్పొరేట్ కంపెనీ ఉద్యోగులు, ఆర్థిక సంస్థలతో హిండెన్‌బర్గ్‌కు మంచి సంబంధాలున్నాయి. కంపెనీల్లో జరిగే ఆర్థిక అవకతవకలను గుర్తించటంలో అండర్సన్‌కు మంచి పట్టు ఉంది. కార్పొరేట్ ప్రపంచంలో అతిపెద్ద కుంభకోణంగా చెప్పుకొనే బెర్నీ మడాఫ్ మోసపూరిత లావాదేవీల గుట్టును విప్పిన వారిలో ఒకరైన హరీ మార్కోపోలోస్‌తో కలిసి అండర్సన్ ప్లాటినం పార్ట్‌నర్స్ అనే సంస్థపై దర్యాప్తు కోసం కలిసి పని చేశారు. ఇదే సమయంలో షార్ట్ సెల్లింగ్, పెట్టుబడులు, రుణాలు, డెరివేటీవ్‌లను విశ్లేషించడం, ఆర్థిక మోసాల గురించి లోతుగా అధ్యయనం చేశాడు. ఆ తర్వాతే హిండెన్‌బర్గ్ కంపెనీని ఏర్పాటు చేశాడు.

# ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు




న్యూఢిల్లీ: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకొచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం సిఫారసులు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి రావాల్సి ఉంది. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగాల్సి ఉంది. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ ఛైర్మన్‌తోపాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. వచ్చే నెల ఒకటో తారీఖున కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

రూ. 3,985 కోట్ల వ్యయంతో శ్రీహరికోటలో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు అలాగే రోదసిలోకి మానవుడిని పంపే ప్రాజెక్టుకూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఎన్‌జిఎల్‌వి రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగల సామర్థ్యం కలిగివున్నాయని ఆయన తెలిపారు.

# కొద్దిమంది చేతుల్లో సంపద ప్రజాస్వామ్యానికే ప్రమాదం



వాషింగ్టన్ : దేశంలో వేళ్లూను కుంటున్న నయా సంపన్నులనబడే పెద్ద మనుషుల వల్ల ఎదురయ్యే ప్రమాదం గురించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు. అమెరికన్ల హక్కులు, ప్రజాస్వామ్య భవిష్యత్తును దెబ్బతీస్తున్న 'టెక్ – ఇండిస్టియల్ కాంప్లెక్స్' గురించి కూడా ఆయన హెచ్చరించారు. ఓవల్ ఆఫీస్ నుండి దేశ ప్రజలనుద్దేశించి బుధవారం బైడెన్ 15నిముషాల పాటు వీడ్కోలు ప్రసంగం చేశారు. అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్‌కు ఈ నెల 20న బైడెన్ అధికారాన్ని అప్పగించాల్సి వుంది. అమెరికాలో అధికారం, సంపద అంతా కేవలం కొద్దిమంది చేతుల్లో పేరుకుపోయి వుంటోందనే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. "ఈనాడు, అమెరికాలో అత్యంత సంపద, అధికారం, ప్రాబల్యం వంటి వాటితో కూడిన సామ్రాజ్యవాదం రూపుదిద్దుకుంటోంది. ఇది మొత్తంగా మన ప్రజా స్వామ్యం, మౌలిక హక్కులు, స్వేచ్ఛలకు ముప్పుగా పరిణమిస్తుంది. ముందుకెళ్లడానికి ప్రతి ఒక్కరికీ గల అవకాశాలను దెబ్బ తీస్తుంది." అని బైడెన్ పేర్కొన్నారు. కొద్ది మంది నయా సంపన్నుల చేతుల్లో ఇలా అధికారం కేంద్రీకృతమవడం వల్ల ఎదురయ్యే తీవ్ర పర్యవసానాల గురించి బైడెన్ హెచ్చరించారు. వారి అధికార దుర్వినియోగాన్ని ఎలాంటి అడ్డూ అదుపు లేకుండా వదిలివేసినట్లైతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 1961లో అధికారం నుండి వైదొలగిన అధ్యక్షుడు ఐసన్‌హోవర్ ఆనాడు మిలటరీ , ఇండిస్టియల్ కాంప్లెక్స్ చేసిన హెచ్చరికలను ఈ సందర్భంగా ఉటంకించారు. అధికార బదిలీ ప్రక్రియ అంతా శాంతియుతంగా , సాఫీగా సాగిపోతుందంటూ ట్రంప్‌నుద్దేశించి అన్యా పదేశంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు తాము చేపట్టిన చర్యల ఫలితాలు అందుకోవడానికి కొంత సమయం పడుతుందని, రాబోయే దశాబ్దాల్లో అవి ప్రతిఫలి స్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అధ్యక్ష పదవికి ముగింపుగా కాకుండా ఐదు దశాబ్దాల రాజకీయ జీవితానికి ముగింపుగా బుధవారం బైడెన్ చేసిన ప్రసంగాన్ని చూడాల్సి వుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఎంపిల ఇళ్లు, కార్యాలయాల వద్ద 20న ఆందోళన



న్యూఢిల్లీ : ఈ నెల 20న ఎంపిల ఇళ్లు, కార్యాలయాల వద్ద ఆందోళనకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. ఈ నెల 26న జిల్లాలు, సబ్ డివిజన్లలో జరిగే ట్రాక్టర్, వాహనం, మోటార్ సైకిల్ మార్చ్‌లు నిర్వహించాలని సూచించింది. ఈ మేరకు గురువారం ఎస్‌కెఎం ప్రకటన విడుదల చేసింది. వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదా (ఎన్‌పిఎఫ్ఎఎం)ను తిరస్కరిస్తూ రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానాన్ని ఆమోదించాలని, రైతు సంఘాల చర్చలు జరపడానికి, దల్లేవాల్ ప్రాణాలను కాపాడటానికి ప్రధానమంత్రికి లేఖ రాయాలని ముఖ్యమంత్రులను ఎస్‌కెఎం నేతలు కోరుతున్నారు. ఖానౌరి సరిహద్దులో జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరాహార దీక్ష 52 రోజులు దాటిన నేపథ్యంలో ఎంఎస్‌పి, రుణమాఫీ, జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడటం, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదాను వెంటనే ఉపసంహరించుకోవాలనే డిమాండ్లతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఎస్‌కెఎం పోరాడుతోందని పేర్కొన్నారు. 52 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న దల్లేవాల్ ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఉందని ప్రధానమంత్రికి లేఖ రాయాలని ఎస్‌కెఎం సమన్వయ కమిటీ నిర్ణయించింది. అన్ని రాష్ట్రాల్లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించాలని, ఫిబ్రవరి 11న బీహార్‌లోని పాట్నాలో భారీ కిసాన్ మహాపంచాయత్ జరగనుందని తెలిపింది. రైతు వ్యతిరేక, సమాఖ్య వ్యతిరేక వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదా (ఎన్‌పిఎఫ్ఎఎం) తిరస్కరించడానికి అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించాలని, దానిని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ఎస్‌కెఎం ప్రతినిధులు సంబంధిత ముఖ్యమంత్రులను కలవనున్నారు. రైతు సంఘాలతో వెంటనే చర్చలు నిర్వహించి దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని ప్రధానమంత్రికి లేఖ రాయాలని కోరనున్నారు.

# 19 నుండి గాజాలో కాల్పుల విరమణ

## అంగీకరించిన ఇజ్రాయిల్, హమాస్

జెరూసలెం : గాజాలో ఇజ్రాయిల్ సైనిక బలగాలు గత 15మాసాలకు పైగా కొనసాగిస్తున్న భీకర దాడులకు విరామం ఇస్తూ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన దేశాల్లో ఒకటైన కతార్ ప్రధాని షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ గురువారం ప్రకటించారు. ఈ కాల్పుల విరమణ ఆదివారం (19వ తేదీ) నుండి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు.

బందీలు, ఖైదీల విడుదల ప్రక్రియ కూడా అప్పుడే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ కాల్పుల విరమణ శాశ్వతంగా అమలు కావాలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కతార్ రాజధాని దోహాలో గత కొన్ని వారాలుగా అనేక అడ్డంకుల మధ్య కొనసాగుతూ వచ్చిన ఈ చర్చల్లో ఎట్టకేలకు ఈ ఒప్పందం కుదిరింది. హమాస్ చెరలో వున్న బందీలను దశలవారీగా విడుదల చేసేందుకు, అందుకు ప్రతిగా ఇజ్రాయిల్ జైళ్ళలో మగ్గుతున్న వందలాదిమంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు ఈ ఒప్పందం హామీ కల్పించింది. అలాగే వరుసగా కొనసాగిన దాడులతో ఇళ్లు, వాకిళ్లు వీడి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వేలాదిమంది పాలస్తీనియన్లను తిరిగి వారి స్వస్థలాలకు చేరేందుకు కూడా ఈ ఒప్పందం అనుమతిస్తోంది. విచక్షణారహితంగా జరిగిన దాడులతో పూర్తిగా వినాశనం చోటు చేసుకున్న గాజాకు ఎంతగానో అవసరమైన మానవతా సాయాన్ని అందించేందుకు కూడా ఈ ఒప్పందం వీలు కల్పిస్తోంది. ఒప్పందంలోని కొన్ని అంశాలపై ఇజ్రాయిల్ పాలక సంకీర్ణంలో చివరి నిముషంలో కొన్ని విభేదాలు తలెత్తినప్పటికీ చివరకు ఈ ఒప్పందానికి ఇజ్రాయిల్ కేబినెట్ కూడా అనుకూలంగా ఓటు వేసింది. తాము కూడా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కట్టుబడి వున్నామని హమాస్ సీనియర్ అధికారి ప్రకటించారు. హమాస్ విధించిన షరతులన్నీ నెరవేరేలానే ఈ ఒప్పందం కుదిరిందని ఇజ్జాత్ అల్ రిషిక్ చెప్పారు. ఇజ్రాయిల్ బలగాలు గాజా నుండి పూర్తిగా వైదొలగాలని, నిర్వాసితులందరూ వెనక్కి తిరిగి వచ్చేందుకు అనుమతించాలని హమాస్ కోరుతూ వస్తోంది. అలాగే ఈ ఒప్పందం శాశ్వత కాల్పుల విరమణకు దారి తీయాలని వాంఛిస్తోంది. ఇప్పటివరకు గాజా దాడుల్లో 46,788మంది మరణించారు. 1,10,453మంది గాయపడ్డారు.

# ప్రార్థనా స్థలాల చట్టాన్ని నీరుగార్చుతున్నారు



న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల చట్టాన్ని పరిరక్షించేందుకు న్యాయవ్యవస్థ తక్షణమే జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గురువారం సుప్రీం కోర్టును అభ్యర్థించింది. జాతీయవాదం, స్వాతంత్ర్యోద్యమంలో భాగంగానే భారతదేశంలో లౌకికవాదం అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా పార్టీ వ్యాఖ్యానించింది. భారత ప్రజల ఆదేశాన్ని ఈ చట్టం ప్రతిబింబిస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ అన్నారు. భారత్‌కు స్వాతంత్ర్యం లభించినపుడు 1947 ఆగస్టు 15నాటికి నెలకొని వున్న ఆరాధనా స్థలాల స్వభావాన్ని ఈ చట్టం పరిరక్షిస్తోంది. 10వ లోక్‌సభలో ఈ చట్టాన్ని ఆమోదించారు. దేశంలో లౌకికవాదాన్ని పరిరక్షించేందుకు ఈ చట్టం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్ళను చూస్తుంటే ఇప్పటికే వేళ్లూనుకుపోయిన లౌకికవాద సిద్ధాంతాలను దెబ్బతీసేలా దురుద్దేశపూరితమైన ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోందని పార్టీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ చట్టం యొక్క రాజ్యాంగబద్ధమైన, సామాజికపరమైన ప్రాధాన్యతను నొక్కి చెప్పడానికి గానూ ఈ విషయంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలని పార్టీ కోరుతోందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

# ఉగ్రవాద జాబితా నుండి క్యూబా తొలగింపు

వాషింగ్టన్: క్యూబాను ఉగ్రవాద దేశంగా ముద్ర వేసి ఆ దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా నాశనం చేయాలని చూసిన అమెరికా ఎట్టకేలకు ఒక అడుగు దిగొచ్చింది. అమెరికా ప్రవచిత ఉగ్రవాద జాబితా నుంచి క్యూబా పేరును తొలగించాలని అధ్యక్ష పదవి నుంచి వైదొలగుతున్న జో బైడెన్ నిర్ణయం తీసుకున్నారు. ఆంక్షలు మాత్రం యధావిధిగా కొనసాగించడం వల్ల ప్రయోజనం పరిమితమేనని క్యూబా విదేశాంగ మంత్రి రోడ్రిగ్యూ పరిల్లా వ్యాఖ్యానించారు. హెల్మ్స్–బర్టన్ చట్టం కింద దాఖలయ్యే పిటిషన్లకు వ్యతిరేకంగా అమెరికా న్యాయస్థానాల్లో ఎలాంటి చర్యలు తీసుకోకుండా నివారించేందుకు అధ్యక్షుని విశేషాధికాన్ని ఉపయోగించాలని కూడా నిర్ణయించింది. అమెరికా పౌరులు, సంస్థలతో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపకుండా ఆంక్షలు విధించిన క్యూబా సంస్థల జాబితాను రద్దు చేయాలని చెబుతోంది.. ఈ మేరకు వైట్‌హౌస్ ఈ నెల 14న ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ చర్యల వల్ల పరిమితమైన ప్రయోజనాలే వున్నప్పటికీ క్యూబా ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి లభించిన విజయంగా పేర్కొనవచ్చు. 2017 నుండి మరిన్ని ఆంక్షలను అమెరికా రుద్దింది. ఉగ్రవాద జాబితా నుంచి తొలగిస్తే చాలదు, ఆరు దశాబ్దాలకు పైగా అనుసరిస్తున్న ఆర్థిక దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని క్యూబన్లు, అమెరికాలో ఆ దేశ పౌరులు కోరుతున్నారు.

## పాత పద్ధతిలో పెన్ను, పేపర్‌తోనే!

న్యూఢిల్లీ: అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్)ను పెన్ను, కాగితం తరహాలోనే నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) తెలియజేసింది. పైగా పరీక్ష ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో నిర్వహిస్తామని కూడా వెల్లడించింది. అన్ని వైద్య సంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులైన బిఎఎంఎస్, బియుఎంఎస్, బిఎస్‌ఎంఎస్‌ల్లో ప్రవేశాలకు నీట్ (యుజి) నిర్వహించబడు తుందని ఎన్‌టిఎ విడుదల చేసిన నోటిఫికేషన్ పేర్కొంది. జాతీయ హోమియోపతి కమిషన్ ఆధ్వర్యాన బిహెచ్‌ఎంఎస్ కోర్సులో ప్రవేశానికి కూడా నీట్ యుజి వర్తిస్తుందని పేర్కొంది. వీటికి తోడు 2025 సంవత్సరానికి సాయుధ బలగాలకు చెందిన మెడికల్ సర్వీసెస్ ఆస్పత్రుల్లో నిర్వహించే బిఎస్‌సి నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ఎంఎన్‌ఎస్ (మిలటరీ నర్సింగ్ సర్వీస్) అభ్యర్థులు కూడా నీట్ యుజిలో అర్హత సాధించాల్సి వుంటుంది. నాలుగేళ్ల బిఎస్‌సి నర్సింగ్ కోర్సులో ఎంపికకు నీట్ యుజి స్కోర్లను ఉపయోగిస్తారు.

# స్పేస్ వాక్ చేసిన సునీతా విలియమ్స్!



గత ఏడు మాసాలుగా అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌లో చిక్కుకుపోయిన ఇద్దరు వ్యోమగాముల్లో ఒకరైన సునీతా విలియమ్స్ తాజాగా గురువారం స్పేస్‌వాక్ చేశారు. ఈ స్పేస్‌వాక్ ఆమెకు ఎనిమిదోసారి కాగా, తాజాగా రోదసీ స్టేషన్‌కు వచ్చిన తర్వాత మొదటిది. 2012లో ఆమె చివరిసారిగా రోదసీలో నడిచారు. ప్రస్తుతం ఆమె రోదసీ స్టేషన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నారు. నాసా వ్యోమగామి నిక్ హేగ్‌తో కలిసి ఆమె కొన్ని మరమ్మతులు చేయాల్సి వచ్చింది. దాంతో ఆమె బయటకు వచ్చారు. ఆ సమయంలో తుర్క్మెనిస్తాన్ నుండి 420 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో తిరుగుతున్న రోదసీ స్టేషన్‌లోని ల్యాబ్ నుండి వారు బయటకు వచ్చారు. వచ్చే వారం ఆమె మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌తో కలిసి భూమికి తిరిగి వస్తారని భావిస్తున్నారు. వారం రోజుల పర్యటన కోసం వీరిద్దరు గత జూన్‌లో రోదసీకి వెళ్లారు. అనుకోని సాంకేతిక సమస్యలు ఎదురవడంతో అక్కడే వుండిపోవాల్సి వచ్చింది.

## స్పేడెక్స్ అనుసంధానం విజయవంతం

న్యూఢిల్లీ : స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రకటించింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ చారిత్రాత్మక ప్రయోగాన్ని చేపట్టిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న పిఎస్ఎల్‌వి సి60 ద్వారా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు ఎస్‌డిఎక్స్ 01 (ఛేజర్), ఎస్‌డిఎక్స్ 02 (టార్గెట్)లను ఇస్రో టెలిమెట్రీలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఒఎక్స్) నుండి అంతరిక్షంలోకి అనుసంధానం చేసినట్లు ఇస్రో ప్రకటించింది. క్లిష్టతరమైన డాకింగ్ విధానాన్ని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్ఎసి) పర్యవేక్షించిందని తెలిపింది. అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయిందని, ఇదో చారిత్రాత్మక క్షణమని ఇస్రో సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొంది. చంద్రునిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, చంద్రుని నుండి నమూనాలను భూమిపైకి తీసుకురావడం, భారతీయ అంతరిక్ష కేంద్రం నిర్వహణకు ఈ సాంకేతికత అవసరమని తెలిపింది.

తెలంగాణ సేన



# జూన్ నుండి ఎయిర్ కేరళ సేవలు ప్రారంభం

నేదుంబస్సేరి : జూన్‌లో ఎయిర్ కేరళ దేశీయ విమాన సేవలను ప్రారంభించనుంది. 76 సీట్ల గల విమానం సేవలు కొచ్చి నుండి మొదట ప్రారంభించనున్నారు. కొచ్చి విమానాశ్రయం ఎయిర్ కేరళ కేంద్రంగా ఉంది. మొదటి దశలో ఐదు విమానాలను లీజుకు తీసుకున్నారు. ఈ మేరకు విమానాలను అందించడానికి ఐరిష్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది.

రెండేళ్లలోపు 20 విమానాలను కొనుగోలు చేయాలని ఎయిర్ కేరళ లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్ కేరళ డ్రైవర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విమానాలను పొందడానికి కొరత లేదని, పైలట్ల కొరత అని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని చిన్న పట్టణాలకు విమానాలను నడపడమే లక్ష్యమని తెలిపారు. కనీస రేటు వసూలు చేస్తామని అధికారులు




తెలిపారు. కొచ్చి విమానాశ్రయంలో జరిగిన హబ్ ప్రకటన కార్యక్రమానికి మంత్రి పి రాజీవ్ అధ్యక్షత వహించారు. ఎంపీలు హైబీ ఈడెన్, హారిస్ బిరాన్, అన్వర్ సదత్ ఎమ్మెల్యే, సిఐఎఎల్ డైరెక్టర్ జి మను, ఎయిర్ కేరళ చైర్మన్ అఫీ అహ్మద్, వైస్ చైర్మన్ అయూబ్ కల్లాడ, సిఇఒ హరిష్ కుట్టి, ఆషిక్ హాజరయ్యారు.

# హిండెన్ బర్గ్‌ను రద్దు చేస్తున్నా

వాషింగ్టన్ : అదానీ గ్రూప్ తీవ్ర ఆర్థిక అవతవకలకు పాల్పడుతోందని వెల్లడించి భారత్‌లో సంచలనం రేపిన అమెరికన్ ఇన్వెస్టిమెంట్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. సంస్థను రద్దు చేస్తున్నట్లు దాని వ్యవస్థాపకుడు నెట్ ఆండర్సన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హిండెన్ బర్గ్ తన జీవితంలో ఓ అధ్యాయం మాత్రమేనని, అదే జీవితాశయం కాదని అన్నారు. సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురైనప్పటికీ ఉత్సాహంగా పనిచేశామని, ఇదంతా తనకో ప్రేమకథలా అనిపిస్తోందని పేర్కొన్నారు. 2017లో పది మంది ఉద్యోగులతో ఈ సంస్థ ప్రారంభమైంది. షార్ట్‌సెల్లింగ్‌లో ఈ కంపెనీ పెట్టుబడులు పెడుతోంది. అదానీ గ్రూప్ సహా పలు కంపెనీల లావాదేవీల్లో అవతవకలను, అక్రమాలను, రహస్య కార్యకలాపాలను వెల్లడించింది. తాను హిండెన్ బర్గ్‌ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు నెట్ ఆండర్సన్ ఓ లేఖలో పేర్కొన్నారు. తాము ఎంచుకున్న ప్రణాళికలు, ఆలోచనలు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి బెదిరింపులు కానీ, ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలు కానీ లేవని అన్నారు. ఓ నిర్దిష్టమైన సమయంలో



విజయవంతమైన కెరీర్ స్వార్థపూరిత చర్యలకు దారితీస్తుందని అన్నారు. గతంలో తనను తాను నిరూపించుకోవాలని భావించానని, ఇప్పుడు కంఫర్ట్‌జోన్‌లో ఉన్నానని అన్నారు. తమ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ మంచి స్థానాల్లో ఉండాలనుకుంటున్నారని అన్నారు. వారందరికి అవసరమైన సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆండర్సన్ తన లేఖలో పేర్కొన్నారు. గతేడాది చివరలో సంస్థ రద్దు గురించి తన కుటుంబం, స్నేహితులు, కంపెనీ సభ్యులతో చర్చించానని అన్నారు. ఈ సంస్థను ప్రారంభించే సమయంలో సమర్థవంతంగా నిర్వహించగలనా అని అనుమానించానని, సంస్థను ప్రారంభించేందుకు అవసరమైన ఆర్థిక నేపథ్యం లేదని, బంధువులు ఎవరూ ఈ రంగంలో లేరని అన్నారు.

# దల్లేవాల్‌కు మద్దతుగా 111 మంది నిరవధిక దీక్ష



న్యూఢిల్లీ : పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 50 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా 111 మంది పంజాబ్ రైతులు దీక్ష మొదలుపెట్టారు. హర్యానాలోని ఖనౌరి సరిహద్దుల్లో నల్ల దుస్తులు ధరించి బుధవారం నిరసనకు దిగారు. రైతుల దీక్షను అడ్డుకునేందుకు హర్యానా సరిహద్దు సమీపంలో భారీగా పోలీసుల్ని మోహరించారు. దల్లేవాల్ నిరవధిక దీక్ష బుధవారం నాటితో 50వ రోజుకు చేరుకుంది. ఆయన కేవలం నీళ్లు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్లు రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు డాక్టర్లు చెప్పారు. ఆయనకి కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా నిరవధిక దీక్షకు దిగినట్లు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ రైతులు చెప్పారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం 'స్థిరంగా' ఉందని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో సుప్రీంకోర్టు ఆయన రక్త పరీక్షల ఫలితాలను అందజేయాలని ఆదేశించింది.

# ఎక్స్ నుండి వైదొలిగిన జర్మనీ మంత్రిత్వ శాఖలు

జర్మనీ: జర్మనీ రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖలు సోషల్ మీడియా వేదిక ఎక్స్ నుండి వైదొలిగాయి. జర్మనీ విదేశాంగ, రక్షణ మంత్రిత్వ శాఖలు బుధవారం తమ ప్రజా సమాచార మార్పిడిని ఎక్స్ నుండి వైదొలిగినట్లు తెలిపాయి. రక్షణ శాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న పరిణామాలతో అది "అసంతృప్తి" చెందిందని పేర్కొంది. యూరోపియన్ రాజకీయాల్లో మస్క్ జోక్యం చేసుకుంటున్నాడని ఆరోపణలు ఉన్నాయి. సెప్టెంబర్ నుండి ఆయన జోక్యంతో బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌ను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్‌ను "అసమర్థ మూరు?డు" అని ముద్ర వేశారు. 2022లో మస్క్ గతంలో ట్విట్టర్ అని పిలిచే ప్లాట్‌ఫామ్‌ను కొనుగోలు చేసినప్పటి నుండి దాని వినియోగదారుల సంఖ్య పెరుగుతోందని ఎక్స్ తెలిపింది. అయితే పరిశోధనా సంస్థల పోల్స్, అధ్యయనాలు దీనికి విరుద్ధంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో జర్మన్, యుకె విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు ఎక్స్ ప్లాట్‌ఫామ్‌ను విడిచిపెట్టాయి.

# పోలీసుల ముందే కూతురి కాల్చివేత

భోపాల్ : తల్లిదండ్రులు చూసిన వ్యక్తిని కాదని తనకు ఇష్టమైన వ్యక్తిని పెళ్లి చేసుకుంటానన్నందుకు పోలీసుల ముందే ఆ 20ఏళ్ల అమ్మాయిని ఆమె తండ్రి కాల్చివేశాడు. తను గుర్జార్ ఈ నెల 18న వివాహం చేసుకోవాల్సి వుంది. 14వ తేదీ రాత్రే తండ్రి మహేష్ గుర్జార్, కజిన్ రాహుల్ గుర్జార్‌లు నాటు తుపాకిలు ఉపయోగించి కాల్పులు జరిపి చంపేశారని పోలీసులు బుధవారం తెలిపారు. బాధితురాలికి కేవలం ఐదు నుండి ఏడు అడుగుల దూరంలోనే పోలీసులు వున్నారు. ఆ యువతితో మాట్లాడుతూ ఇరు వక్షాల వారిని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈలోగా ఒక్కసారిగా కాల్పులు మొదలయ్యాయని, ఈ హత్య జరిగిపోయిందని గ్వాలియర్ నగర ఎస్‌పి నాగేంద్ర సింగ్ సికార్‌వర్ తెలిపారు. దాబా నడిపే మహేష్ గుర్జార్‌ను అక్కడికక్కడే అరెస్టు చేశారు. రాహుల్ అక్కడి వారిని తుపాకీతో బెదిరిస్తూ తప్పించుకు పారిపోయాడు. అతడిని పట్టుకునేందుకు గాలింపు బృందాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఐదేళ్ల నుండి ఆ అబ్బాయితో ప్రేమలో వున్న తనూ గుర్జార్ ఆ వ్యక్తినే పెళ్లి చేసుకోవాలనుకుందని ఎస్‌పి చెప్పారు. తల్లిదండ్రులు ఒప్పుకోకుండా వేరే సంబంధం చూశారు. తల్లిదండ్రులు చూసిన సంబంధంలో వరుడు భారత వైమానిక దళంలో పనిచేస్తున్నాడని, ఆమె కావాలనుకున్న అబ్బాయికి సరైన ఉద్యోగం లేదని ఎస్‌పి తెలిపారు. వివాహ తేదీలను వాయిదా వేయడానికి కూడా తండ్రి తిరస్కరించాడని చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని వివరించారు.

# ప్రసార భారతి అధికారులపై అవినీతి కేసు నమోదు

న్యూఢిల్లీ: లోక్‌పాల్ ఆదేశాల మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) ప్రసార భారతికి చెందిన ఆరుగురు అధికారులు, సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖలోని ఒక డిప్యూటీ కార్యదర్శిపై అవినీతి కేసు నమోదు చేసింది. ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) ప్రకారం, లోక్‌పాల్ డిసెంబర్ 20, 2024న సిబిఐ దర్యాప్తుకు ఉత్తర్వులు జారీ చేసింది. సంబంధిత నిబంధనల ప్రకారం, నిందితుల పేర్లను వెల్లడించలేదు. ఆరోపించిన నేరానికి సంబంధించిన వివరాలను కూడా ప్రస్తావించలేదు. నిందిత అధికారులు ప్రసార భారతి (ఢిల్లీ) అదనపు డైరెక్టర్ జనరల్ (ఈ)బీ ఎడిజి (ఈ) (హెచ్.క్యూ)బీ దూరదర్శన్ కేంద్రం, ప్రసార భారతి (భువనేశ్వర్)లో ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లుబీ డిడి న్యూస్, ప్రసార భారతి (ఢిల్లీ)లో ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లు, సమాచార - ప్రసార మంత్రిత్వ శాఖలో అప్పటి డిప్యూటీ కార్యదర్శి పదవులను నిర్వహించారు. తెలియని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ వ్యక్తుల పాత్రను కూడా దర్యాప్తు చేయనున్నారు.

# కాల్పుల విరమణ ఒప్పందం ఖరారు!



గాజా : ఇజ్రాయిల్ - హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఖరారైనట్లు ఓ అధికారి తెలిపారు. అయితే కొన్ని సాంకేతికపరమైన చిక్కుల వల్ల ఒప్పందం వెల్లడి జాప్యం జరుగుతోందని ఆ అధికారి రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. దీంతో గత పదిహేను మాసాలుగా గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు దీంతో తెరపడే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందే అంటే ఈ నెల 21కి ముదే కొందు బందీలను హమాస్ విడుదల చేయొచ్చని ఇజ్రాయిల్ భావిస్తోంది. ముసాయిదా ఒప్పందం ప్రకారం, గాజాలో ఆరు వారాల పాటు కాల్పుల విరమణ జరగాలి. హమాస్ చెరలో వున్న ఇజ్రాయిల్ బందీలు, అలాగే ఇజ్రాయిల్ జైళ్లలో వున్న వందలాదిమంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాల్సి వుంటుంది. మొదటి దశలో ఇజ్రాయిల్ బలగాలు గాజా నుండి వైదొలగాలి. ఉధృత దాడుల కారణంగా ఇళ్లు వీడి వెళ్లిన పాలస్తీనియన్లు తిరిగి వెనక్కి రావాల్సి వుంటుంది. మొదటి దశ తర్వాత కూడా కాల్పుల విరమణ అమల్లో వుంటుందా లేదా అన్నది ప్రశ్నగా మిగిలివుంది. రాబోయే వారాల్లో మరిన్ని చర్చలు జరగాల్సి వుంది. ఆ చర్చల ఫలితంపై ఇదంతా ఆధారపడి వుంటుంది. గాజా పాలనకు సంబంధించి నెలకొల్పాల్సిన యంత్రాంగంపై కూడా తేల్చుకోవాల్సి వుంటుంది. రెండో దశ ప్రారంభం కావడానికి ముందు ఈ 42 రోజుల్లో ఎలాంటి ఒప్పందం లేకపోతే గాజాపై మళ్లీ ఇజ్రాయిల్ దాడులు పునరుద్ధరించవచ్చు.

ఈ ముసాయిదాకు హమాస్ అంగీకరించిందని ఇద్దరు అధికారులు ధ్రువీకరించారు. దీనిపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయిల్ చెబుతోంది.

# సిపిఎం 24వ అఖిల భారత మహాసభల లోగో ఆవిష్కరణ




మదురై: భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) 24వ అఖిల భారత మహాసభలు 2025, ఏప్రిల్ 2 నుండి 6వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలో జరగనున్నాయి. ఈ సందర్భంగా మధురైలోని తీక్కతిర్ హాలులో గురువారం అఖిల భారత మహాసభల లోగోని కేంద్ర కమిటీ సభ్యురాలు యు.వాసుకి ఆవిష్కరించారు.

ఈ క్రమంలో ఆహ్వాన కమిటీ ఆఫీసు ప్రారంభ సమావేశానికి తమిళనాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం అధ్యక్షత వహించారు. ఆహ్వాన కమిటీ కార్యదర్శి,

ఎంపీ సు.వెంకటేశన్ స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యుడు, ఆహ్వాన కమిటీ చైర్మన్ కె.బాలకృష్ణన్ ఆహ్వాన కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించి, కీలక ప్రసంగం చేశారు. ఈ మేరకు తమిళ, ఆంగ్ల భాషల్లో వేరువేరుగా లోగోలను రూపొందించారు. మహాసభలను జయప్రదం చేయాలని దేశ ప్రజలకు ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చింది.

# 'అవినీతి' అధికారిపై నోట్లు విసిరి

గాంధీనగర్: దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో లంచం ఒకటి. అవినీతికి దారి తీసే ఈ దుశ్చర్యపై ఎన్ని చట్టాలు చేసినా, వ్యవస్థను పటిష్టం చేసినా.. కొందరు అధికారుల్లో మాత్రం ఏ మాత్రమూ మార్పు రావటం లేదు. పైసలకు ఆశపడి లంచావతారులుగా మారుతున్నారు. ఇలాంటి ఒక అధికారిపై కొందరు ప్రజలు తిరగబడ్డారు. ప్లకార్డులను తమ మెడలకు తగిలించుకొని ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సదరు అధికారి అవినీతి పరుడనీ, లంచాలు తీసుకున్నాడని ఆరోపించారు. ముల్లును ముల్లుతోనే తీయాలన్న చందంగా%% కొందరు సదరు అధికారిపై నోట్లను విసిరి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది గుజరాత్‌లో చోటు చేసుకున్నట్టుగా తెలుస్తున్నది. ప్రజలు ఇంతగా ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే.. సదరు అధికారి ఏమీ తెలియనట్టు చేతులు ముడుచుకొని ఒక కుర్చీలో కూర్చొని ఉన్నాడు. ఒక ఎక్స్ యూజర్ పోస్ట్ చేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ వీడియోకు ఐదు లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి. అవినీతి అధికారిపై ప్రజలు తిరగబడటాన్ని చాలా మంది నెటిజన్లు తమ కామెంట్లతో సమర్థించారు.

# ఎట్టకేలకు యూన్ అరెస్టు

సియోల్ : ఏకపక్షంగా మార్షల్‌లా విధించి సస్పెండయిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను లా ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. వందలాదిమంది దర్యాప్తు అధికారులు, పోలీసు అధికారులు బుధవారం అధ్యక్షుడి ప్రాంగణానికి చేరుకున్న దాదాపు ఐదు గంటల తర్వాత ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు దక్షిణ కొరియా అవినీతి నిరోధక సంస్థ తెలిపింది. భవనంలోకి వెళ్లడానికే మూడు గంటలు పట్టిందని పేర్కొంది. డిసెంబరు 3న జారీ చేసిన మార్షల్ లా డిక్రీపై ప్రశ్నించేందుకు హాజరుకావాల్సిందిగా అధికారులు పంపిన సమన్లను ఆయన ధిక్కరిస్తూ వచ్చారు. తన చర్యలపై దర్యాప్తు చేసేందుకు అవినీతి నిరోధక సంస్థకు అధికారం లేదంటూ తోసిపుచ్చుతూ వచ్చారు. హింసను నిరోధించేందుకే తాను ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందన్నారు. పెద్ద ఎత్తున అధ్యక్ష భవనానికి చేరుకున్న దర్యాప్తు అధికారులు తొలుత అధ్యక్షుడి న్యాయవాదుల తో చర్చలు జరిపారు. ఆ తరువాత ఆయనను అరెస్టు చేయడానికి గంటల కొద్దీ సమయం పట్టింది. అవినీతి నిరోధక సంస్థ కార్యాలయానికి వెళ్లడానికి ముందు యూన్ విడుదల జేసిన ఓ వీడియోలో దేశంలో చట్టబద్ధ పాలన కుప్పకూలిందని ఆరోపించారు.

# మాజీ ఆర్మీ చీఫ్ సహా 19మందికి 12ఏళ్ల జైలు

ఢాకా : మాజీ ఆర్మీ చీఫ్ హర్నూర్ రషీద్, మరో 18మందికి 12 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తూ బంగ్లాదేశ్ కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మనీ లాండరింగ్‌కు, నిధుల స్వాహాకు పాల్పడినందుకు 4,500కోట్ల టాకాలకు పైగా జరిమానా విధించింది. మాజీ సైనిక చీఫ్, చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) రషీద్, డెస్టినీ మల్టీపర్పస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రఫికల్ అమిన్‌లకు ఈ కేసులో చెరో 12ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఢాకా ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు-4 ఆదేశాలు జారీ చేశారు. తాము దుర్వినియోగం చేసిన నిధులకు రెట్టింపు మొత్తాన్ని అంటే 4,515.57 కోట్లు టాకాలను వారు జరిమానాగా చెల్లించాలని కోర్టు పేర్కొంది. సైన్యం నుండి రిటైరైన తర్వాత రషీద్‌ను ఈ ఎంఎల్‌ఎం కంపెనీ డైరెక్టర్‌గా సంస్థ నియమించింది. 2016లో ఈ కేసు విచారణ ప్రారంభమైంది. డెస్టినీ గ్రూపు చైర్మన్‌ను, రషీద్‌ను, మరో ఎగ్జిక్యూటివ్‌ను కోర్టు నుండే జైలుకు తీసుకెళ్లిపోయారు. మిగిలిన దోషులందరూ పరారీలో వున్నారు. వారి పరోక్షంలోనే కోర్టు వారిపై విచారణ జరిపింది. వెంటనే వారి అరెస్టుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

# అంతరిక్షంలో స్పేడెక్స్ అనుసంధానం విజయవంతం

న్యూఢిల్లీ: స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) గురువారం ప్రకటించింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ చారిత్రాత్మక ప్రయోగాన్ని చేపట్టిన నాలుగవ దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న పిఎస్‌ఎల్‌వి సి60 ద్వారా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన సంగతి తెలిసిందే. ఈ రెండు ఉపగ్రహాలు ఎస్‌డిఎక్స్01 (ఛేజర్), ఎస్‌డిఎక్స్ 02 (టార్గెట్)లను ఇస్రో టెలిమెట్రీలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఒఎక్స్) నుండి అంతరిక్షంలోకి అనుసంధానం చేసినట్లు ఇస్రో ప్రకటించింది. క్లిష్టతరమైన డాకింగ్ విధానాన్ని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ మరియు కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్‌ఎసి) పర్యవేక్షించిందని తెలిపింది. అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయిందని, ఇదో చారిత్రాత్మక క్షణమని ఇస్రో సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొంది. చంద్రునిపైకి భారతీయ వ్యోమగామిని



పంపడం, చంద్రుని నుండి నమూనాలను భూమిపైకి తీసుకురావడం, భారతీయ అంతరిక్ష కేంద్ర నిర్వహణకు ఈ సాంకేతికత అవసరమని తెలిపింది.

# యూజీసీ ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలి

న్యూఢిల్లీ: యూజీసీ ముసాయిదా నియంత్రణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎఐఎఫ్‌యూసీటీఓ డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిల భారత యూనివర్శిటీ, కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్‌యూసీటీఓ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ డాక్టర్ ఎం.నాగరాజన్, ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్ కుమార్‌లు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో టీచర్లకు, ఇతర బోధనా సిబ్బందికి కనీస అర్హతలను విధిస్తూ యుజిసి ముసాయిదా నిబంధనలను జారీ చేసింది. రాష్ట్రాల హక్కులను, అలాగే విశ్వవిద్యాలయాల విద్యా స్వయంప్రతిపత్తిని మూల్యంగా పెట్టి తన కేంద్రీకరణ ఎజెండాను కొనసాగించాలని యూజీసీ భావిస్తున్నట్లు స్పష్టమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ నిబంధనలు, ప్రామాణికాలకు సంబంధించి యూజీసీ లోనే ఒక రకమైన గందరగోళం వున్నట్లు కనబడుతోందని, అందుకు ఇప్పటికే చాలాసార్లు తాను పెట్టుకున్న నిబంధనలను తానే సవరిస్తూ వచ్చిందని అన్నారు. ఈ పరిస్థితుల వల్ల అకడమిక్ కమ్యూనిటీలో చాలా గందరగోళం నెలకొంటోందని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో యూజీసీ రెగ్యులేషన్స్, 2025ను తక్షణమే ఉపసంహరించాలని వారు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో ఉన్నత విద్యకు సంబంధించి తీవ్ర పర్యవసానాలను కలిగించే ఇటువంటి అంశాలపై దేశంలోని విద్యావేత్తలతో, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని వారు యూజీసీని కోరారు.

# "వెల్లుల్లి పొట్టు" తో తెల్లని జుట్టు మటుమాయం!



ప్రస్తుత కాలంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి జుట్టు తెల్లబడిపోతుంది. ఇందుకు కారణం మనం తీసుకునే ఆహారంలో విటమిన్,పోషకాల లోపం.చిన్న వయసులో జుట్టు తెల్లబడిపోవడం వల్ల నలుగురిలో తిరగడానికి ఇబ్బంది పడుతుంటారు. ఇలా తెల్లబడిపోయిన జుట్టును నల్లగా మార్చడానికి, ఎంతో ఖర్చు పెడుతూ,మార్కెట్లో దొరికే ఎన్నోరకాలైన హెయిర్ కలర్స్ ను తెచ్చి వాడుతుంటారు.హెయిర్ కలర్స్ తాత్కాలిక రంగులు మాత్రమే ఇవ్వగలవు. కానీ వీటిని వాడడం వల్ల దీర్ఘకాలిక సమస్యలు ఎదురవుతున్నాయి. తలనొప్పి, క్రమంగా కంటి చూపు తగ్గిపోవడంలాంటి ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఇప్పుడు మనం చర్చించుకోబోయే చిట్కా పాటించి మీ తెల్లని జుట్టు కు శాశ్వత పరిష్కారం చూపించండి.సాధారణంగా వెల్లుల్లి తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో అందరికి తెలుసు. వెల్లుల్లి రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల జలుబు,దగ్గు,ఆస్తమా, శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది ఇలాంటి సమస్యలను అరికడుతుంది. అంతేకాకుండా ఎన్నో రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం కలుగుతుంది.

అన్ని వ్యాధులకు ప్రయోజనం చేకూరుతుంది కాబట్టి వెల్లుల్లి మాత్రమే ఉపయోగించుకొని,వెల్లుల్లి పొట్టును పడేస్తుంటాము. వెల్లుల్లి పొట్టును వాడి తెల్లని జుట్టు నల్లగా మార్చుకోవచ్చు. అయితే వెల్లుల్లి పొట్టును ఎప్పటికప్పుడు దాచి పెడుతూ ఉండండి. ఇలా దాచిపెట్టిన వెల్లుల్లి పొట్టును తీసి అందులో ఉన్న పుల్లలు వేర్లు లాంటివి తీసి పడేయండి.ఇప్పుడు ఆన్ చేసి ఒక పెనం పెట్టి, అందులో ఈ వెల్లుల్లి పొట్టును వేసి బాగా నల్లగా అయ్యేవరకు వేయించాలి. ఇది అలా వేయడానికి సుమారు 20 నిమిషాల సమయం పడుతుంది. ఇప్పుడు ఆ పొట్టు ని తీసి జార్లో వేసి బాగా మెత్తగా బ్లెండ్ చేయాలి.ఇప్పుడు ఆ పౌడర్ ను తీసుకొని ఒక గాజు డబ్బాలో నిల్వ ఉంచుకోవచ్చు. మూడు స్పూన్ల పౌడర్కు రెండు స్పూన్ల కొబ్బరి నూనె కలిపి, జుట్టుకు బ్రష్ తో అప్లై చేసుకోవచ్చు. అప్లై చేసి ఒక గంట పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే, అచ్చం కలర్ వేసుకున్న జుట్టులాగే కనిపిస్తుంది. అయితే ఈ పద్ధతి నెలకు రెండుసార్లు పాటించడం వల్ల శాశ్వత నలుపు మీ జుట్టుకు వచ్చేస్తుంది.ఈ పద్ధతి పాటించడం వల్ల మనకు ఎలాంటి సైడ్ఎఫెక్ట్స్ ఉండవు. అంతేకాకుండా ఎటువంటి ఖర్చు లేకుండా మన తెల్ల జుట్టు నల్లగా మార్చుకోవచ్చు. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ట్రై చేసి, ఇదే పద్ధతిని మీకు తెలిసిన వారికి కూడా చెప్పవచ్చు.

# చలికాలంలో ఈ ఫుడ్ తింటే చాలా హెల్తీగా ఉంటారు....

ఈ చలికాలంలో చాలా మంది ఆహార సమస్యలతో బాధపడుతుంటారు. కాని ఈ చలికాలంలో కోడి గుడ్డు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇక ఈ ఎగ్ వంటకాల్లో షాహి ఎగ్ కర్రీ కూడా రుచికరంగా ఉంటుంది. అందుకే ఈ షాహి గుడ్డు కూరను ఈ శీతాకాలంలో మీరు తింటే చాలా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి ఖచ్చితంగా షాహి గుడ్డు కూరని తినండి...రెగ్యులర్ కోఫ్తాస్ రుచికరంగా ఉంటాయి.

వాటిన్నిటి కంటే ఈ నర్గిసి కోఫ్తా మరింత రుచిగా ఉంటుంది. వేయించిన గుడ్లుతో పాటు రుచికరమైన మాంసం ముక్కల మిశ్రమంతో దీన్ని తయారు చేస్తారు.ఇది కూడా ఈ చలికాలంలో చాలా ఆరోగ్యకరమైన ఆహారం.అలాగే ఎగ్ అండ్ గార్లిక్ రైస్ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. ఎగ్ తో స్టఫ్ చేసిన పరోటాలను చాలా రుచిగా ఉంటాయి.ఈ చలికాలంలో తినటానికి చాలా బాగుంటాయి ఇవి.ఇక ఈ చలికాలంలో ఇంకో ఆరోగ్యకమైన వంటకం ఎగ్ బిర్యానీ. చాలా మంచి వంటకం. ఎగ్ బిర్యానీని ఇష్టపడని వారు ఉండరు. మంచి వాసన ఇంకా రుచికరమైన ఎగ్ బిర్యానీని మనం తక్కువ సమయంలో త్వరగా తయారు చేసుకోవచ్చు.ఇక ఇలాంటి మరెన్నో ఆరోగ్యకరమైన విషయాలు కోసం ఇండియా హెరాల్డ్ గ్రూప్ ని ఫాలో అవ్వండి. ఇంకా మరెన్నో ఆరోగ్యకరమైన విషయాలు గురించి తెలుసుకోండి..

# శెనగలు ఆ సమయంలో తింటే..

మాంసాహారంలో వుండే ప్రోటీన్లన్నీ శెనగలలో వున్నాయని.. వీటిని వారానికోసారి లేదు రెండుసార్లు ఆహారంలో చేర్చుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినవారమవుతామని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. శెనగల్లో పీచు ఎక్కువగా వుండటం ద్వారా శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. అలాగే హృద్రోగ వ్యాధులను దూరం చేసుకోవచ్చు. రక్తహీనతకు శెనగలు భేష్‌గా పనిచేస్తాయి.

ఇందులో మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటివి బీపీని నియంత్రిస్తాయి. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తాయి. దీంతో బరువు తగ్గాలనుకునే వారికి శెనగలు తోడ్పడుతాయి. ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. క్యాల్షియం ద్వారా దంతాలు, ఎముకలకు బలం చేకూరుతుంది. అలాగే శెనగలతో నిద్రలేమిని దూరం చేసుకోవచ్చు. శెనగల్లో వుండే సెరొటోనిన్, అమినో యాసిడ్లు అనే పోషకాలు హాయిగా నిద్రపట్టేలా చేస్తాయి. ఇందులోని



మాంగనీస్, సల్ఫర్ చర్మవ్యాధులను దూరం చేస్తుంది. కిడ్నీకి మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు

# శరీరంలో వేడి బాగా పెరిగిందా?

పూర్వకాలంలో మన పెద్దలు రాగిజావ, రాగిసంకటి, బెల్లం పానకం, మజ్జిగ, నానబెట్టిన సజ్జలు అంటూ ఇలాంటివి ఎన్నో ఆహారంలో భాగంగా తీసుకునేవారు. ప్రస్తుత కాలంలో ఈ మధ్య చాలా మంది ఇవన్నీ తినడానికి ఇష్టపడరు. బర్గర్,పిజ్జా లంటూ బేకరీలో చుట్టూ తిరుగుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. ఇలాంటి వారిలో శరీరంలో వేడి ఎక్కువగా ఉంటుంది. దాన్ని తగ్గించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా తగ్గటం లేదంటూ వారు వాపోతున్నారు. ఇలా శరీరంలో వేడి చేయడం వల్ల చర్మం మీద పొక్కులు ఏర్పడడం, కడుపులో మంట, నోటి పూత, నీరసంగా అనిపించడం ఇలాంటి ఎన్నో సమస్యలకు గురవుతుంటారు.ప్రస్తుతం వారి వారి పనులలో వారికి నీరు తాగడానికి కూడా సమయం లేనంతగా బిజీ అయిపోతున్నారు.చాలామంది పండ్లు తినడానికి కూడా ఇష్టపడరు. ఇలాంటి వారి శరీరంలో తప్పకుండా వేడి పెరిగి అనేక ఇబ్బందులకు దారితీస్తోంది. ఇప్పుడు మనం చర్చించుకోబోయే చిట్కాల ద్వారా శరీరంలో వేడిని ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు ఇక్కడ చదివి తెలుసుకుందాం. శరీరంలోని వేడి తగ్గాలంటే రోజు తాగే నీటి శాతం కన్నా రెట్టింపు భాగంలో నీటిని తాగాలి. నీటిని ఎక్కువగా తాగడానికి ఇష్టపడనివారు నీరు శాతం ఎక్కువగా కలిగిన తాజా పండ్లు తీసుకోవడం మంచిది. అందులో ముఖ్యంగా కర్బూజ,



పుచ్చకాయ, ద్రాక్ష, దానిమ్మ లాంటి పండ్లను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. వీటిని తినడం వల్ల శరీరానికి కావలసినంత నీరు అంది, వేడి నుంచి కొంత ఉపశమనం పొందవచ్చు.

ప్రతి రోజు ఉదయాన్నే కాఫీ, టీ అంటూ పరుగులు పెట్టే బదులు ఒకసారి రాగి జావ తాగి చూడండి. శరీరంలో వేడి ఇట్టే తగ్గిపోతుంది.అంతేకాకుండా చల్లని మజ్జిగలో కొద్దిగా ఉప్పు,పుదీన కలుపుకొని తాగడం వల్ల శరీరంలో వేడి తగ్గే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయి. మొలకెత్తిన గింజలను తినడం వల్ల కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.మెంతులను పొడిచేసుకొని తాగిన వేడి నుంచి ఉపశమనం కలుగుతుంది. శరీరంలో వేడి కారణంగా చాలామందిలో తలనొప్పి, మలబద్ధకం లాంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటివారు ఛాతీ మీద,మణికట్టు మీద ఐస్ తో రాసుకుంటే ఉపశమనం కలుగుతుంది. అలోవెరా గుజ్జుకు కూడా శరీరంలో వేడిని తగ్గించే లక్షణం కలిగి ఉంది. కాబట్టి ఉదయాన్నే అలోవెరా గుజ్జును తీసుకోవడం వల్ల వేడి నుంచి తప్పించుకోవచ్చు.గాలి తగలని ప్రదేశంలో ఎక్కువసేపు ఉండటం వల్ల వేడి చేసే ప్రమాదం ఉంది. అందుచేత శరీరానికి ఎక్కువ గాలి తగిలేలా చూసుకోవాలి. కాబట్టి పైన చెప్పిన పద్ధతులు పాటించి శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.

# బాదం పప్పులను ఎందుకు నానబెట్టి తినాలో తెలుసా?



బాదం పప్పులను రోజు తినడం వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలు ఏంటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.బాదంపప్పులకు గుండెజబ్బులు కూడా నయం చేయగలిగే శక్తి ఉంటుంది. అయితే ఈ బాదంపప్పులను అలాగే తింటే ఎలాంటి ప్రయోజనాలు శరీరానికి అందవు. కాబట్టి బాదంపప్పులను నీటిలో నానబెట్టి తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఈ బాదంపప్పులను ఎందుకు నీటిలో నానబెట్టాలో? వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో? ఇప్పుడు ఇక్కడ చర్చించుకుందాం. బాదం పప్పులను రాత్రి నానబెట్టి ఉదయాన్నే తినాలని సూచిస్తుంటారు. కనీసం ఎనిమిది గంటల పాటు బాదంపప్పులను నీటిలో నానబెట్టడం వల్ల బాదం పప్పు మీద ఉండే తొక్కలో టానిన్ అనే పదార్థం ఉంటుంది.అయితే ఇది మన శరీరంలో పోషకాలను పూర్తిస్థాయిలో శోషించుకోకుండా అడ్డుపడుతుంది. తద్వారా శరీరానికి కావాల్సిన పోషకాలు అందవు. కాబట్టి బాదంపప్పులు పైన ఉన్న తొక్కను తీసి తినాలని చెప్తారు. బాదంపప్పులను నీటిలో నానబెట్టడం వల్ల పైన ఉన్న తొక్క తొందరగా వచ్చేస్తుంది. ఈ విధంగా తొక్క తీసిన బాదం పప్పులను తినడం వల్ల పూర్తిస్థాయిలో శరీరానికి పోషకాలు అందుతాయి.

ఉదయాన్నే గుప్పెడు నానబెట్టిన బాదం పప్పులు తినడం వల్ల కడుపు నిండిందనే భావన కలుగుతుంది. తద్వారా ఆకలి వేయదు. ఫలితంగా బరువు తగ్గడానికి ఎంతగానో సహాయపడుతుంది.ఊబకాయం ఉన్నవారు రోజు ఉదయాన్నే గుప్పెడు నానబెట్టిన బాదం పప్పులు తినడం వల్ల బరువు తగ్గే అవకాశం ఎక్కువ. అంతేకాకుండా ఈ బాదంపప్పులను రోజు తినడం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది. నానబెట్టిన బాదం పప్పులను చిన్న చిన్న ముక్కలుగా చేసి, గ్లాసు పాలలో కలిపి తాగితే సుఖనిద్ర మీ సొంతం. బాదం పప్పులను నానబెట్టి తినడం వల్ల వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి పూర్తిగా అందుతాయి.వృద్ధాప్య ఛాయలు కూడా దరిచేరకుండా చేస్తాయి.అయితే పుట్టుకతో వచ్చే లోపాలను సైతం నయం చేసే అద్భుత శక్తి ఈ నానబెట్టిన బాదం పప్పులను ఉంది. బాదం పప్పులను మెత్తగా నూరి ముఖానికి పట్టించడం వల్ల ముఖం మీద మచ్చలు తగ్గి ముఖం ప్రకాశవంతంగా తయారవుతుంది.అంతేకాకుండా నానబెట్టిన బాదం పప్పులు తినడం వల్ల జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని ఒక అధ్యయనంలో వెల్లడైంది.

# కౌగిలింతలు, ముద్దులతో నిరసన



ప్రభుత్వాలు లేదా సంస్థలు తీసుకున్న నిర్ణయాలు నచ్చకపోతే నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుంది. నిరసన తెలపడం ప్రజాస్వామిక హక్కు అని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు కూడా వెల్లడించాయి. అయితే ఆ నిరసన ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఉండాలని సూచించాయి. కానీ, ఇక్కడొక దేశానికి చెందిన యువత మాత్రం వినూత్నంగా నిరసన తెలిపింది. ఓ ముప్పై యువ జంటలు గుంపులుగా మెట్రోలో ప్రయాణిస్తూ, తమ మాస్కులు తీసేసి ఒకరికొకరు ముద్దులిచ్చుకుంటూ, ఆలింగనం చేసుకుంటూ నిరసన తెలిపారు. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది? ఆ యువ జంటలు ఎందుకు కిస్సింగ్ ప్రొటెస్ట్ చేశారు? తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.

రష్యాలోని యెకటిరిన్‌బర్గ్ నగరంలో.. కొవిడ్ సెకండ్ వేవ్ దృష్ట్యా అధికారులు పలు నిబంధనలు రూపొందించి అమల్లోకి తీసుకొచ్చారు. మ్యూజికల్ కాన్సర్ట్(కచేరి), బార్లకు రాత్రి 11 గంటల వరకే అనుమతివ్వడం అందులో భాగమే. అయితే, దీనిపై అధికారులను ప్రశ్నించిన యువతకు.. ప్రజలు, యువత గుంపులు గుంపులుగా ఉండటం వల్ల కరోనా వ్యాప్తి పెరిగే అవకాశముంటుందని, అందుకే ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలు కచ్చితంగా అమలు అవుతాయని, ఉల్లం'ఘనుల'కు కఠిన శిక్షలుంటాయని చెప్పారు. కానీ ఈ యువత మాత్రం సదరు నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వెంటనే వీటిని ఉపసంహరించుకోవాలని కోరింది. అందుకు అధికారులు అంగీకరించకపోవడంతో వాళ్లకు తెలిసేలా వినూత్నంగా నిరసన తమ తెలియజేయాలని నిర్ణయించుకుంది.యెకటిరిన్‌బర్గ్ సిటీలోని యువకులు ముప్పై జంటలుగా ఏర్పడ్డారు. పబ్లిక్ ఎక్కువగా ఉన్న మెట్రో ట్రైన్‌లో ఎక్కిన వీళ్లంతా ఒక్కసారిగా మాస్కులు తీసేసి, ఒకరికొకరు హత్తుకుంటూ ముద్దులిచ్చుకున్నారు. ఈ సమయంలో 'పింక్ గ్లాసెస్' బ్యాండ్ వారు రూపొందించిన 'లెట్స్ కిస్' అన్న పాట ప్లే చేశారు. దీంతో ఆశ్చర్యపోయిన తోటి ప్రయాణికులు ఈ యువజంటలను ఫొటోలు, వీడియోలు తీశారు. అవి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తెగ వైరలయ్యాయి. కాగా కొవిడ్ వ్యాప్తి నిరోధించేందుకే అయితే మ్యూజికల్ కాన్సర్ట్, బార్లలో కంటే ప్రజా రవాణా వ్యవస్థ అయిన మెట్రో, బస్సుల్లోనే ఎక్కువ మంది వస్తున్నారని, కానీ అక్కడే నిబంధనలు ఎందుకని యువత ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఇప్పటికే దివాలా అంచున్న ఉన్న హోటల్ పరిశ్రమ.. ఈ నిర్ణయాలతో ఇంకా పతనావస్థలోకి వెళ్తుందని వివరించారు.

# మైదా వెనుక దాగి ఉన్న నిజాలు తెలిస్తే షాక్ అవ్వాల్సిందే?

పూర్వం ధాన్యపు గింజలను విసిరి పిండి చేసేవారు. కానీ ప్రస్తుత కాలంలో ధాన్యపు గింజలను పిండి మిషన్లు లో వేసి పిండిని తీస్తున్నారు.మనందరిలో చాలా మందికి సందేహం కలగవచ్చు.జొన్నలు నుండి జొన్న పిండి, శనగల నుండి శెనగపిండి, గోధుమ ల నుండి గోధుమపిండితో పాటు అలాగే బియ్యం నుండి బియ్యప్పిండిని తీస్తుంటాము. అయితే మనం ప్రతి వంటల్లో వాడే మైదా పిండి ని మాత్రం ఎలా తీస్తారో ఎవరికీ తెలియదు. ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో ఏ వంట వండాలన్నా మైదా తప్పనిసరి అయిపోయింది. మైదాపిండి లేనిదే ఏ వంట పూర్తవదు. అంతగా మైదాపిండిని మనం విచ్చలవిడిగా వాడుతున్నాము. అయితే ఈ మైదాపిండి ఎలా వచ్చింది? దీనిని ఎలా తయారుచేస్తారో? ఇప్పుడు ఇక్కడ చదివి తెలుసు కుందాం. మిల్లులలో బియ్యాన్ని ఎలా పాలిష్ చేస్తారో? అలానే గోధుమలను కూడా రెండు మూడు సార్లు పాలిష్ చేస్తే తెల్లగా మారుతాయి. పాలిష్ చేసిన గోధుమలను ఆడించి మైదాపిండిని తీస్తారు. ఈ మైదా పిండి అంత తెల్లగా, మెత్తగా ఉండడానికి కారణం అందులో కలిపే కొన్ని రసాయనాలు.ఈ పిండిని తెల్లగా చేయడానికి క్లోరిన్ గ్యాస్, కార్బొనమైడ్, బెంజైల్ పెరాక్సైడ్ లాంటి రసాయనాలను కలపడం వల్ల ఈ పిండి అంత తెల్లగా మారుతుంది.



బెంజైల్ పెరాక్సైడ్ వల్ల శరీరానికి ఎంత నష్టం జరుగుతుందో తెలుసుకొని, మైదాపిండిని చాలా దేశాలు నిషేధించాయి. అంతేకాకుండా మైదాపిండిలో ఆలోక్సాన్ అనే మరో రసాయనం ఉంటుంది.

బెంజైల్ పెరాక్సైడ్ రసాయనాలను కలపడం వల్ల మైదా పిండికి అంత మెత్తనితనం వస్తుంది. మైదా పిండిని తపాలా కార్యాలయాలలో, పోస్టర్లను అతికించడానికి ఎక్కువగా ఉపయోగిస్తారు.గోడని సైతం అతుక్కోగల శక్తి మైదా పిండికి ఉంది.

ఒకసారి ఆలోచించండి..గోడని సైతం అతుక్కుంటుంది అంటే మన శరీరం లోని పేగులకు ఎంత హానికరమో. మైదా పిండిలో ఫైబర్ ఉండనందువల్ల జీర్ణం అవ్వడం చాలా కష్టం. మైదాపిండి సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల, పేగులకు అతుక్కుపోయి పుండ్లు ఏర్పడతాయి. అంతేకాకుండా ఇన్ఫెక్షన్లకు కూడా దారి తీస్తుంది. మైదాపిండిని నిత్యం తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు, గుండె సంబంధిత వ్యాధులు, ఆడవారిలో అయితే బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.అంతే కాకుండా ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఒకసారి బేకరీ, రెస్టారెంట్లలో తినే ముందు ఆలోచించి తింటే ఇలాంటి రోగాలు దరిచేరకుండా ఉంటాయి

# మీ ఫేస్ మెరిసిపోవాలంటే మార్నింగ్ ఇలా చెయ్యండి....

మీ ముఖం కాంతివంతంగా మెరిసిపోవాలంటే రోజు ఉదయం ఈ పద్ధతులు పాటించండి. రోజు ఉదయాన్నే కాస్తంత రోజ్ వాటర్ ను తీసుకోండి. అందులో, కొంత అలోవెరా జెల్ ను కలపండి. సింపుల్ టోనర్ రెడీ అవుతుంది. మొదట, అలోవెరా లీఫ్ ను తీసుకుని దాన్ని శుభ్రంగా వాష్ చేసి అందులోంచి జెల్ ను తీయండి. ఒకవేళ అలోవెరా ప్లాంట్ లేకపోతే మార్కెట్ లో లభ్యమయ్యే అలోవెరా జెల్స్ ను వాడినా మంచిదే.

ఆ తరువాత, రోజాపువ్వు నుంచి కొన్ని రోజ్ పెటల్స్ ను తీసుకోండి. శుభ్రంగా కడగండి. జెల్



ను అలాగే ఈ రోజా పెటల్స్ ను బ్లెండర్ లో వేయండి.

ఈ రెండూ లిక్విడ్ వంటి పేస్ట్ లా తయారవ్వాలి. మొత్తానికి టోనర్ పూర్తిగా సిద్ధమైంది. దీన్ని జార్ లో గాని లేదా శుభ్రమైన బాటిల్ లో గానీ భద్రపరచండి.దీన్ని ఫ్రిడ్జ్ లో భద్రపరిస్తే దాదాపు 5 నుండి 7 రోజుల వరకు నిలువ ఉంటుంది.

ఒకవేళ టోనర్ షెల్ఫ్ లైఫ్ ను పెంచాలనుకుంటే కొంత విటమిన్ ఈ ఆయిల్ ను కూడా ఈ మిశ్రమానికి కలపాలి. విటమిన్ ఈ క్యాప్సూల్ ను కలిపితే ఇంకా మంచిది.ఇక ఇలాంటి మరెన్నో బ్యూటీ టిప్స్ కోసం ఇండియా హెరాల్డ్ గ్రూప్ ని ఫాలో అవ్వండి. ఇంకా మరెన్నో విషయాలు తెలుసుకోండి...

# 'టిఫిన్'కి ఉదయం ఈ ఫుడ్డు తీసుకుంటే అంతే సంగతులు!



ప్రస్తుత పరిస్థితుల్లో మనం ఏం తినాలో ఏం తినకూడదు అని తెలుసుకునే తినాలి.ఇంకా ఉదయం పూట తీసుకునే అల్పాహారంలో చాలా చాలా జాగ్రత్త వహించాలి.ఎందుకంటే రాత్రి ఎందుకంటే రాత్రిపూట 8 గంటలు టైం లో తీసుకున్న ఆహారం ఉదయం మరియు ఎనిమిది గంటలకు అల్పాహారంగా తీసుకుంటారు కాబట్టి చాలా జాగ్రత్త వహించాలి.

కాబట్టి ఈ మధ్యలో పన్నెండు గంటల సమయం పడుతుంది అందువలన మనం తీసుకునే ఆహారంలో మనం తీసుకునే ఆహారం ఎటువంటి పులుపు పదార్థాలు ఉండకూడదు. పులుపు పదార్థాలు వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు ఎక్కువగా వస్తాయి కాబట్టి పులుపుకు సంబంధించిన పదార్థాలు అనగా కమలాలు, నిమ్మజాతి కి సంబంధించిన పుల్లని పదార్థాలు అసలుకే తీసుకోకూడదు. ఉదయం ఖాళీ కడుపుతో ఉంటాం కాబట్టి, అ రాగడానికి టైం తీసుకునే పదార్థాలు తీసుకోవాలి. ముఖ్యంగా ఉదయం సమయంలో జ్యూస్ లు అస్సలు తీసుకోకూడదు. గ్యాస్ సమస్యలు గ్యాస్ సమస్యలు ఎక్కువగా ఉత్పన్నమవుతాయి. కాబట్టి మనం ప్రతిరోజు ఉదయం టైం లో అ రాగటానికి ఎక్కువ సమయం పట్టే టివి తినాలి. అవి ఏమిటంటే ముద్దా, చపాతి, రోటి, పీచు కలిగిన బీన్స్, క్యారెట్ బీట్రూట్ మరియు మాంసాహారులైతే చికెన్. చేప ఇలాంటి పదార్థాలు తీసుకోవడం వలన అప్పుడు విడుదల అయిన గ్యాస్ ఆహారంపై పని చేయడం వలన జీర్ణం అవటానికి ఉపయోగపడుతుంది. కాబట్టి సిట్రస్ జాతికి సంబంధించిన పదార్థాలను అస్సలు తీసుకోకపోవడం చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెప్పడం జరుగుతున్నది.

# ఆ హీరో ఎప్పటికీ నాకు ప్రత్యేకమే..

## ఊహించని పేరు చెప్పిన త్రిష



చెన్నై చంద్రం త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు తెలుగులో హీరోయిన్ గా రాణించింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరసన త్రిష. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అక్కడ కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. కమర్షియల్ సినిమాలే కాదు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి ఆకట్టుకుంది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా అంది త్రిష. తమిళ్ లో త్రిష వరుసగా సినిమాలను లైనప్ చేసింది. ఇప్పటికే అజిత్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి విశ్వంభర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటించింది. త్రిష వరుసగా 22 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా త్రిష ఓ స్టార్ హీరో పై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ హీరో నాకు ఎప్పుడూ ప్రత్యేకమే అని త్రిష చెప్పుకొచ్చారు.

త్రిష తన కెరీర్ లో ఎంతో మంది హీరోలతో కలిసి పని చేసింది. అలాగే ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. తాజాగా త్రిష ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. తనకు దళపతి విజయ్ అంటే ప్రత్యేక అభిమానం ఉంది అని తెలిపింది. ఆయన ఎప్పటికీ తనకు ప్రత్యేకమే అని చెప్పుకొచ్చింది త్రిష . అలాగే విజయ్ చాలా లవ్వబుల్ పర్సన్, అతనితో పని చేయడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అంటూ దళపతిని ఆకాశానికెత్తేసింది త్రిష. ఈ ఇద్దరూ కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. ఇటీవలే లియో సినిమాలోనూ నటించారు. అలాగే విజయ్ నటించిన గోట్ సినిమాలో త్రిష స్పెషల్ సాంగ్ చేశారు.



# ఓటీటీలోకి 'విడుదల పార్ట్ 2'

తమిళ కథానాయకుడు విజయ్ సేతుపతి మంజు వారియర్ జంటగా నటించిన తాజా చిత్రం విడుదల పార్ట్ 2 ఈ సినిమాకు వెట్రి మారన్ దర్శకత్వం వహించగా.. కమెడియన్ సూరి కీలక పాత్రలో నటించాడు. 'విడుదల' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఫస్ట్ పార్ట్ హిట్టు అవ్వడంతో భారీ అంచనాలతో పోయిన ప్రేక్షకులకు ఈ చిత్రం నిరాశ పరిచింది. అయితే రిలీజై నెల కూడా కాకుండానే ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 19 నుంచి తెలుగుతో పాటు తమిళం భాషల్లో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కానిస్టేబుల్ కుమరేశన్ (సూరి) ఇచ్చిన క్లూతో ప్రజదళం నాయకుడు పెరుమాళ్ అలియాస్ మాస్టార్ (విజయ్ సేతుపతి)ని పోలీసులు అరెస్ట్ చేస్తారు. దీంతో పార్ట్ 1 కథం ముగుస్తుంది. అయితే అక్కడినుంచే పార్ట్ 2 ప్రారంభం అవుతుంది. స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పుకునే పెరుమాళ్ జమీందారి వ్యవస్థకు ఎందుకు అడ్డం తిరిగాడు. ఈ క్రమంలోనే అతడు నాయకుడిగా ఎలా మారాడు. అతడి జీవితంలోకి మహాలక్ష్మి (మంజు వారియర్) ఎలా వచ్చింది. తనను పట్టించిన కానిస్టేబుల్ కుమరేశన్ చివరకు ఏం చేశాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# అందాలతో హీటెక్కిస్తున్న ఆషిక రంగనాథ్



ఆషికా రంగనాథ్ ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా కన్నడ చిత్రాలలో కనిపిస్తుంది. కన్నడ చిత్రం క్రేజీ బాయ్ ఆమె తొలిసారిగా నటించింది. ఆషిక ఉత్తమ నటిగా అవార్డును అందుకుంది - రాంబో 2, రేమో, మధగజ చిత్రాలకు నామినేట్ అవ్వగా.. మధగజకి అవార్డు గెలుచుకుంది. సోషల్ మీడియా యాక్టీవ్ గా ఎప్పుడు అభిమానులకు దగ్గరగా ఉంటుంది ఈ బ్యూటీ. ఇలా కొన్ని ఫోటోలను షేర్ చెయ్యగా.. అవి కాస్త వైరల్ గా మారాయి 5 ఆగస్టు 1996న కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరుకి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుమకూరులో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది ఆషికా రంగనాథ్.రంగనాథ్ మరియు సుధా రంగనాథ్ ఈమె తల్లిదండులు. ఈ వయ్యారి అనూషా రంగనాథ్ అక్క కూడా ఉంది. ఈమె కూడా నటిగా పని చేస్తుంది. తుమకూరులోని బిషప్ సార్గెంట్ స్కూల్‌లో చదువుకుంది మరియు జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ-ఇన్ కోసం బెంగళూరుకు వెళ్లింది. అక్కడ ఆమె క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీ కోసం ఆడిషన్ చేసింది, మిస్ ఫ్రెష్ ఫేస్ 2014 రన్నరప్‌గా నిలిచింది. ఫ్రీస్టైల్, బెల్లీ మరియు వెస్ట్రన్‌తో సహా వివిధ డ్యాన్స్ స్టైల్స్ కూడా శిక్షణ పొందింది ఈ ముద్దుగుమ్మ. దర్శకుడు మహేష్ బాబు క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో ఆమెను చూసి క్రేజీ బాయ్ మూవీలో కథానాయకిగా అవకాశం ఇచ్చారు. కథానాయకిగా ఉత్తమ డెబ్యూ యాక్ట్రెస్ అవార్డుకు ఎంపికైంది. తర్వాత కొన్ని చిత్రాల్లో నటించింది. 2023లో అమిగోస్ చిత్రంలో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం అయింది. గత ఏడాది నా సామీ రంగ చిత్రంలో కనిపించింది. ఈ రెండు సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన.. తన అందంతో తెలుగు కుర్రాళ్ల మనసు దోచేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం తెలుగు విశ్వంభరలో నటించింది.

# అందాలతో అరాచకమే..

దర్శకుడు అనిల్ రావిపూడి తొలి చిత్రం 'పటాస్'. ఇందులో కళ్యాణ్ రామ్ హీరోగా నటించాడు. ఈ చిత్రం అటు డైరెక్టర్, ఇటు హీరోకు బ్లాక్‌బస్టర్ అందించడమే కాదు.. ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. 2015లో విడుదలైన ఈ చిత్రం మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కగా.. ఇందులో కళ్యాణ్ రామ్ ఓ కరప్ట్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మూగ, చెవిటి అమ్మాయి పాత్ర.. హీరోను అన్న అని పిలుస్తుంది. అలాగే మూవీలో అదే అత్యంత కీలకమైన రోల్. ఆ పాత్రలో నటించిన అమ్మాయి మరెవరో కాదు.. హైదరాబాద్ నటి ప్రాచి థాకేర్. సినిమాలో కనిపించింది కాసేపే అయినప్పటికీ.. తన నటనకుగానూ మంచి మార్కులు దక్కించుకుంది. మరి ఇప్పుడీమె ఏం చేస్తోంది.? ఎలా ఉందో తెలుసుకుందామా..



హైదరాబాద్‌కు చెందిన ఈ బ్యూటీ.. తెలుగుతో పాటు గుజరాతీ చిత్రాల్లోనూ నటించింది. 'సావ్‌ధాన్ ఇండియా' క్రైమ్ సిరీస్‌లో చిన్న క్యారెక్టర్లు చేసిన ప్రాచి.. పటాస్ మూవీ ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'లవ్ యూ టూ', 'రాడో', 'అజయ్ గాడు', 'రాజుగారి కోడిపులావు', 'పెర్ఫ్యూమ్' వంటి చిత్రాలు చేసింది. అలాగే 'కెప్టెన్ బహదూర్', 'బ్యాడ్ ట్రిప్', 'తారి మారి ములకాతో', 'లవ్ సెక్స్ అండ్ డెత్' వెబ్ సిరీస్‌లలో నటించింది. ఇక సిల్వర్ స్క్రీన్‌పై పద్ధతిగా కనిపించే ఈ భామ.. సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. ఎప్పుడూ లేటెస్ట్ ఫోటోషూట్స్‌తో కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తోంది. మరి లేట్ ఎందుకు ఆమె ఇన్‌స్టా ఫోటోలపై ఓ లుక్కేయండి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332